



# విజయభాను

విశాఖపట్నం, శనివారం 19-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 338 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సిఎస్ఆర్ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయాలి

### డయోగ్నొస్టిక్ కేంద్రంలో రేడియోలజీ సేవల పరిశీలన జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: కెజిహెచ్ ఆవరణలో రూ. 80 కోట్లతో నిర్మిస్తున్న సిఎస్ఆర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కెజిహెచ్‌ను సందర్శించి ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. సిఎస్ఆర్ ప్రాజెక్టు నిర్మాణ పనులపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేస్తూ సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించారు. పనులు త్వరితగతిన అయ్యేలా పర్యవేక్షించాలని ఎపిఎంఎస్ఐడిసి ఇంజనీర్లకు సూచించారు. రెండవ దశ నిర్మాణ పనులకు నిధులను సేకరించేందుకు అన్ని కంపెనీలకు చెందిన సిఎస్ఆర్ ప్రతినిధులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని కెజిహెచ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. మెడ్ ఆర్ డయాగ్నోస్టిక్ కేంద్రంలో రేడియాలజీ సేవలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో కొంత సేపు ముచ్చటించారు. కెజిహెచ్ సూరింటెండెంట్ డా. జి. అర్జున, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. వి. ధర్మారావు, సిఎస్ఆర్ ఇన్‌ఛార్జి మెడికల్ ఆఫీసర్ డా. కె.ఎస్ఎల్‌జి. శాస్త్రి, ఏఆర్ఎంఓ డా. బి. బంగారయ్య, ఎపిఎంఎస్ఐడిసి ఇంజనీర్లు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## భారత్‌కు సహకరిస్తాం



- చైనాకు షాక్..
- ఇండియాకే జపాన్ సపోర్ట్
- చైనాతోనూ సరిహద్దు వివాదాలే
- జపాన్ అంబాసిడర్ కెంజీ హిరమత్సు

టోక్యో: చైనాతో ఏర్పడిన డోక్లామ్ వివాదంలో జపాన్ కూడా ఇండియాకే మద్దతిచ్చింది. బలప్రయోగంతో ఏకపక్షంగా యథాతథ స్థితిని మార్చడం సరికాదని జపాన్ అభిప్రాయపడింది. ఇప్పటికే అమెరికా కూడా ఈ విషయంలో భారత్‌కు మద్దతిచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు జపాన్ కూడా భారత్ వైపు నిలవడంతో చైనా మరిన్ని చిక్కుల్లో పడింది. వచ్చే నెలలో జపాన్ ప్రధాని షింజో అబె భారత్ పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆ దేశం భారత్‌కు మద్దతు పలకడం గమనార్హం. డోక్లామ్ ప్రాంతం చైనా, భూటాన్ మధ్య వివాదాస్పదంగా ఉందని మాకు తెలుసు. ఆ రెండు దేశాలు కూడా వివాదం ఉందని అంగీకరించాయి అని జపాన్ అంబాసిడర్ కెంజీ హిరమత్సు అన్నారు.

ఇలాంటి వివాదాస్పద ప్రాంతంలో ఒక దేశం ఏకపక్షంగా బలప్రయోగంతో యథాతథ స్థితిని మార్చాలని చూడటం సరికాదు. చర్చల ద్వారా శాంతియుత మార్గంలో సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించాలి అని ఆయన స్పష్టంచేశారు. మొత్తం ఆసియా ప్రాంతాన్ని ప్రభావితం చేసే ఈ అంశాన్ని తరువాయి 2లో



## కార్తి చిదంబరానికి సుప్రీంలో ఎదురు దెబ్బ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం కుమారుడు కార్తి చిదంబరం ఈ నెల 23న సీబీఐ ఎదుట హాజరు కావాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో తనను అనవసరంగా ఇరికించారని కార్తి చేసిన వాదనను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల అభివృద్ధి మండలి (ఎఫ్ఐపీబీ) అనుమతుల పేరుతో తనను వేధిస్తున్నారని, కానీ వారి అసలు లక్ష్యం తన తండ్రి, కాంగ్రెస్ సీనియర్ తరువాయి 2లో



## వరదలతో నాలుగు రాష్ట్రాల్లో 91 మంది మృతి

- రైల్వే ట్రాక్‌లపై వరద నీరు
- ఆగిన 39 రైళ్లు
- 2.14 లక్షల మంది శరణార్థులు

పాట్నా/ గువాహటి/ లక్నో/ భువనేశ్వర్: బీహార్, అసోం, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పోటెత్తిన వరదలతో గురువారం ఒక్కరోజే 91 మంది మృతి చెందారు. బీహార్‌లో గత 24 గంటల్లో 47 మంది మరణించగా ఆ రాష్ట్రంలో ఇప్పటివరకు చనిపోయిన వారి సంఖ్య 119కి చేరుకున్నది. 15 తరువాయి 2లో


## బీచ్ పార్కులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి



విశాఖపట్నం: జివియంసి పరిధిలోని బీచ్ పార్కులను మరింత ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన ఆర్.కె.బీచ్, తరువాయి 2లో

## చట్టప్రకారమే వ్యవహరిస్తున్నాం

### ఆ నటులు గురించి ఇప్పుడేం చెప్పలేం




హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన డ్రగ్స్ కేసుల దర్యాప్తు చురుగ్గా సాగుతోందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ వెల్లడించారు. ఎన్‌సీబీ అధికారులు, న్యాయనిపుణులతో చర్చించి ఆధారాలు సేకరిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు సిట్ 11 కేసుల్లో 22 మందిని అరెస్టు చేసిందని స్పష్టం చేశారు. సాక్షుల విచారణ ఇంకా కొనసాగుతోందన్నారు. డ్రగ్స్ కేసులో ఇప్పటికే విచారించిన సినీ ప్రముఖులు సాక్షులా, నిందితులా అనేది ఇప్పుడే చెప్పలేమని, వారి విషయంలో చట్ట ప్రకారమే తరువాయి 2లో

## పాడితో అన్నదాతను ఆదుకుందాం

అనంతపురం: జిల్లాలో వర్షాభావాన్ని అధిగమించే ప్రత్యామ్నాయ చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. మంత్రి నివాసంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.వేరుసెనగ సాగుకు ఇప్పటికే అదును, పదును పోవడంతో ఇక ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను ఉచితంగా అందజేస్తామన్నారు.జిల్లాలోని ప్రతి పంచాయతీలో కనీసం ఐదు ఎకరాల్లో పశుగ్రాస కేంద్రాలు వంతున, 5700 ఎకరాల్లో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటుకు, 960 ఎకరాల్లో సాగు చేయడానికి పరిపాలనా ఉత్తర్వులు ఇచ్చామని చెప్పారు. మరో 900ఎకరాల్లో అనుమతి ఉత్తర్వులు ఇస్తామన్నారు. దీని వల్ల పశువులు అమ్ముకోకుండా రైతును ఆదుకోవచ్చన్నారు. జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శ్రీరామమూర్తి,డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టేకిట్-ఈజీ



వాళ్లు హీరోలో.. జీరోలో.. ఇప్పుడేం తేల్చలేమని అంటున్నారు!!

## గ్రామాలు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మృణాళిని



గరివిడి: గ్రామాలను, పట్టణాలను తలపించే విధంగా అభివృద్ధి పరచడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అన్నారు. మండలంలో కోడూరు గ్రామాలు 13 లక్షల నిధులుతో నిర్మించిన పంచాయితీ భవనాన్ని, మూడు లక్షలతో నిర్మించిన డ్వాక్రా భవనాన్ని ఐదు లక్షలతో నిర్మించిన పాఠశాల మరుగుదొడ్లను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మృణాళిని మాట్లాడుతూ దాదాపుగా గ్రామాలులో సి.సి రోడ్లు నిర్మాణాలను ప్రభుత్వం పూర్తి చేసింది అన్నారు. కోడలూరు పంచాయితీ పరిధిలో గరివిడి డిగ్రీ కళాశాల ఎదురుగా మూడు ఎకరాలు ప్రభుత్వ స్థలం ఉందని దానిని పేదలకు పట్టాలను త్వరలో పంపిణి చేసి ఇళ్లలును కూడా మంజూరు చేస్తామన్నారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో వంటలు ఏ విధంగా వండుతుంది, అంగన్‌వాడి కేంద్రాలు పనితీరును పరిశీలిస్తుండాలన్నారు. రాష్ట్రాన్ని తరువాయి 2లో




# గాంధీ పార్కులో హరికథా పితామహుడు ఆదిభట్ల నూతన విగ్రహం

## ఆవిష్కరించిన మునిసిపల్ ఛైర్‌పర్సన్ - తరలివచ్చిన కళాకారులు, కళాభిమానులు



విజయనగరం : పట్టణంలోని గాంధీపార్కులో కొందరి దుశ్చర్య కారణంగా తొలగింపునకు గురైన హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు విగ్రహం గతంలో తొలగించిన ప్రదేశంలోనే మళ్లీ ఏర్పాటైంది. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యీ విగ్రహాన్ని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన శిల్పి వడయార్ రూపొందించారు. కొద్దిరోజుల క్రితం గాంధీపార్కులో ఉన్న ఆదిభట్ల విగ్రహాన్ని కొందరు ఆగంతకులు తొలగించడంతో జిల్లాలోని కళాకారులు, అభిమానులు ఆందోళన చెందారు. ఆ ప్రదేశాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, ఎస్.పి. పాలరాజు, కేంద్రమంత్రి పి.అశోక్ గజపతిరాజు, రాష్ట్ర మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు, మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ తదితరులు సందర్శించి అతి త్వరలో విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. ఈ మేరకు అతి తక్కువ వ్యవధిలోనే హరికథా పితామహుడు ఆదిభట్ల నూతన విగ్రహాన్ని తయారు చేయించి అదే ప్రదేశంలో ఏర్పాటు చేయించారు. పట్టణానికి చెందిన కళాకారులు, కళాభిమానుల సమక్షంలో మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పెద్దలను గౌరవింబాల్సిన బాధ్యత సమాజంపై ఉందని మునిసిపల్ చైర్‌పర్సన్ రామకృష్ణ యీ సందర్భంగా పేర్కొన్నారు. ఆదిభట్ల వంటి మహానుభావులను మనమంతా స్మరించుకోవలసి ఉందన్నారు. ఈ విగ్రహానికి రక్షణగా ఇనుప ఊచలతో రక్షణను కూడా ఏర్పాటు చేసేందుకు ఆదిభట్ల అభిమానులు ముందుకు రావడం సంతోష కరమని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాల్సి వుందన్నారు. అందరి సహకారంతో విగ్రహాన్ని త్వరగా ఏర్పాటు చేయగలిగామన్నారు. దెబ్బతిన్న విగ్రహాన్ని శనివారం నిమజ్జనం చేసేందుకు కళాకారులు నిర్ణయించారని చైర్మన్ రామకృష్ణ చెప్పారు. విజయనగరం పురపాలక సంఘం వెంటనే స్పందించి దెబ్బతిన్న విగ్రహం స్థానంలో నూతన విగ్రహాన్ని అతి త్వరగా ఏర్పాటు చేయడంపట్ల సాహితీవేత్త డా.ఏ.గోపాలరావు హర్షం వ్యక్తంచేశారు. ఈ దిశగా కృషిచేసిన మునిసిపల్ చైర్‌పర్సన్, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కనకమహాలక్ష్మి, కళాభిమాని బుచ్చిబాబు, డి.పి.ఆర్.ఓ. డి.రమేష్, ఆదిభట్ల పీఠం వ్యవస్థాపకురాలు, హరికథా కళాకారిణి ప్రగడ కళ్యాణి, టిడిపి నాయకులు ప్రసాద్, ఐవిపి రాజు, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, బిజెపి నాయకుడు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో బావమరిదిని హతమార్చిన ఉన్మాది

పాయకరావుపేట : విశాఖ జిల్లా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు జంక్షన్ సమీపంలో గల సత్తమ్మతల్లి అమ్మవారి ఆలయం వద్ద ఓ కుటుంబం నిర్వహించి న ప్రైవేటు పంక్షన్ సందర్భంగా త్రాగుబోతు వీరంగం ఓ వ్యక్తి మర ణానికి దారితీసింది. దీంతో ఆ ప్రాం తంలో తీవ్ర కలకలం చెలరేగింది. వివరాల్లోకెళితే తూర్పు గోదావరి జిల్లాకు చెందిన నాగూర్ సాహెబ్ గత కొంత కాలం క్రితం కుటుంబంతోపాటు చినదొడ్డిగల్లు గ్రామానికి వలస వచ్చాడు. ఇటీవల తన కుమారుడు మస్తాన్‌కు పెళ్ళి చేసాడు. ఇందులో భాగంగా పెళ్ళి కుమారుడు మస్తాన్ తమ బంధువులకు అమ్మవారి గుడి వద్ద గురువారం పార్టీ ఏర్పాటు చేసాడు. ఈ సం దర్భంగా అతిగా మద్యం సేవించిన మస్తాన్ తండ్రి నాగూర్ సాహెబ్ పంక్షన్‌కు హాజరైన బంధువులపై నానా దుర్భాషలు ఆడుతూ వీరంగం చేయటంతో ఆగ్రహించిన మస్తాన్ తన తండ్రిని తీవ్రంగా మంద లించినట్లు తెలుస్తోంది. దీంతో సహనం కోల్పోయిన నాగూర్ సాహెబ్ (55) తన కుమారునిపైనే మాంసం కోసే కత్తితో దాడి చేయటానికి ప్రయత్నించటంతో అతని బావమరిది నాగూర్ సాహెబ్ (35) తన బావను అడ్డుకునే క్రమంలో అతనికి తీవ్ర గాయాలవ్వగా, అడ్డుకోబోయిన మరో మహిళ సైతం గాయపడింది. దీంతో రక్తపు మడుగులో పడివున్న నాగూర్ సాహెబ్ ను అతని బంధువులు హుటాహుటిన కాకినాడలోగల ఓ ప్రై వేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి కన్ను మూసాడు. ఇతను హైదరాబాద్‌లో నివాసం వుంటున్నట్లు తెలుస్తోంది. అనకాపల్లిలో జరిగిన బంధువుల శుభ కార్యానికి హాజరై తిరిగి హైదరాబాద్ వెళుతూ ఈ పంక్షన్‌కు హాజరైనట్లు తెలుస్తోంది. అలాగే గాయపడిన మహిళ ప్రస్తుతం స్థానికంగా చికిత్స పొందుతూ కోలుకుంటుంది.

దీనిపై సమాచారం అందుకున్న నక్కపల్లి సిఐ రుద్రశేఖర్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, జరిగిన సంఘటనపై గ్రామస్థులను ఆరా తీసారు. దీనిపై కేసు నమోదు చేసిన నక్కపల్లి ఎస్ ఐ సింహాచలం నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### చాకచక్యంతో

# ఇంటి దొంగను పట్టుకున్న పోలీసులు



రావులపాలెం : ఈ నెల 6న రావులపాలెం కొత్తకాలనీకి చెందిన కర్రి విశ్వేశ్వరరెడ్డి ఇంటిలోకి దుండగులు ప్రవేశించి తనను గాయపర్చి బందించి తన ఇంట్లో ఉన్న ఒక లక్ష నాలుగు కాసుల బంగారం ఎవరో దోచుకెళ్ళినట్లు ఫిర్యాదు చేసాడని ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తెలిపారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ బొక్కా పెద్దిరాజు తెలిపిన వివరాలిలా వున్నాయి. విశ్వేశ్వరరెడ్డి త్రాడుగుకు బానిసై ఏపనీ చేయక అప్పులు చేసి, అప్పువాళ్ళు అప్పు తీర్చమని ఒత్తిడి తేగా అదే సమయంలో అతని భార్య కర్రి నాగమణి ఆమె వద్ద వాడపల్లి వెంకటేశ్వర స్వామి గుడిలో వంట పని చేస్తున్న హుస్సేన్ బేగం కుమార్తె పెళ్ళి నిమిత్తం దాచుకున్న లక్ష రూపాలయలు తన ఇంట్లో బీరువాలో దాచిపెట్టినట్లు, ఈ నెల 6న ఇంట్లో ఎవరూ లేని సమయంలో తనకు తానే కర్రతో తలపై గాయపర్చుకొని స్పృహ కోల్పోయినట్లు, ఎవరో ముగ్గురు వ్యక్తులు వచ్చి తనను కర్రలతో కొట్టి, తనకు మత్తు పెట్టి డబ్బు బంగారం దోచుకుపోయినట్లు ఇంట్లో వార్ని నమ్మించి పోలీస్ స్టేషనులో రిపోర్టు ఇచ్చాడని ఆయన తెలిపారు. దీనిపై నిఘా పెట్టడంతో అప్పులు తీర్చి మిగిలిన సొమ్ముతో జల్సా చేయుచుండగా అరెస్ట్‌చేసి రూ.56,500/- లు నగదు, నాలుగు కాసుల బంగారం మొత్తం రూ.1,01,500/- లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టులో రిమాండు కొరకు హాజరుపరుస్తామని సిఐ బొక్కా పెద్దిరాజు తెలిపారు. ప్రతిభ కనబర్చిన ఎస్సై సిహెచ్ విద్యా సాగర్, ఏఎస్సై రెడ్డి, క్రైమ్ హెచ్‌సి శ్రీను, రమేష్, హెచ్‌సి స్వామి, అమ్మిరాజు, హరికృష్ణలను సిఐ బొక్కా పెద్దిరాజు అభినందించారు.

# సమస్యలుంటే ఫోన్‌చేసినా పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం : అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఫింఛన్లు అందచేస్తామని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ బరోసా ఇచ్చారు. శుక్రవారం 29వ వార్డులో అచ్చియమ్మ పేటలో ప్రత్యేక ప్రజాదర్బార్ నిర్వహించారు. ఫింఛన్లు ఇప్పించాలని పలువురు వృద్ధులు ఆయనతో మొరపెట్టుకున్నారు. ఏవిధంగా దరఖాస్తుచేయాలో తెలియదని వారు చెప్పడంతో ఆయన చలించిపోయారు. వెంటనే వారికి సొంత నిధులతో ఆర్థికసాయంచేశారు. వారితో దగ్గరుండి ఫించన్లకు దరఖాస్తు చేయించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి చాలా మందికి తెలియక పోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని అందుకే వారి వద్దకే వెళ్లి సమస్యలు పరిష్క రిస్తున్నామన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసు కొవా లని కోరారు. సమస్యలుంటే ఫోన్ చేసినా పరిష్కరి స్తామని ఎవరూ నిరాశకులోను కావద్దని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఋణ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

రావులపాలెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎస్.సి., ఎస్.టి., బి.సి., కాపు, మైనారిటీ, క్రిస్టియన్ కార్పోరేషన్‌ల ద్వారా ఋణములు పొందగోరు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎమ్‌పిడివో వై ఉమా మహేశ్వ రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, ఎస్.బి.ఐ., ఆంధ్రాబ్యాంక్, కెనరాబ్యాంక్, కార్పోరేషన్ బ్యాంక్, ఐడిబిఐ, విజయా బ్యాంక్ తదితర బ్యాంకులకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు 215 మందికి స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆయా బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

# సత్యదేవుని దర్శించిన

## నన్నయ్య యూనివర్సిటీ వైస్ చాన్సలర్ యమ్.ముత్యాలనాయుడు



అన్నవరం : తూ.గో. జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని నన్నయ్య యూనివర్సిటీ వైస్ చాన్సలర్ యమ్.ముత్యాలనాయుడు స్వామివార్ని దర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు.అనంతరం వేదపండితులు మహదాశీర్వచనం అందించి అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అంద జేశారు. అనంతరం ముత్యాలనాయుడు సత్యనారాయణ స్వామి వారి వ్రత కల్పం పుస్తకం ఆవిష్కరించారు.

# సామూహిక లక్ష కుంకుమార్చన



రావులపాలెం : రావులపాలెం ముసలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల ఆలయము నందు శ్రావణ ఏకాదశి శుక్రవారం పురస్కరించుకొని మహిళలచే సామూహిక లక్ష కుంకుమార్చన, అష్టలక్ష్మి ఆరాధన, 108 తామర పుష్పాలతో శ్రీ లక్ష్మి హెూమం విశేషంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి వార్కి అభిషేకం, అష్టలక్ష్మి ఆరాధన అనంతరం కుంకుమార్చన పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పాణంగిపల్లి జనార్ధన కేశవమూర్తి శాస్త్రోక్తముగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదములు అందజేసారు.

**మొదటి పేజీ తరువాయి**

# కార్తీ చిదంబరానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

నేత, కేంద్ర మాజీ మంత్రి పి చిదంబరమని కార్తి చేసిన వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆయన తరపు న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణ్యం తన వాదనలో ప్రధాన రాజకీయ నేతల బంధువులను లక్ష్యంగా చేసుకోవడం ఫ్యాషన్‌గా మారిందని పేర్కొన్నారు.

తాను అమాయకుడినంటూ కార్తి చేస్తున్న వాదనలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జే ఎస్ ఖేహర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. సీబీఐ ఎదుట హాజరుకానక్కర్లేనంత మంచివాడినని చెప్పాలనుకుంటున్నారా? అని నిలదీసింది. దీనిపై కార్తి స్పందిస్తూ సీబీఐ ఎదుట హాజరు కావడంపై తనకు భయం లేదని, అయితే తనకు రక్షణ కావాలని కోరారు.

సుప్రీంకోర్టు స్పందిస్తూ సీబీఐ ఎదుట హాజరయ్యేటపుడు న్యాయవాదిని తీసుకెళ్ళవచ్చునని కార్తికి అనుమతి ఇచ్చింది. అయితే విచారణ సమయంలో వినికిడి దూరంలో న్యాయవాదిని ఉంచుకోకూడదని స్పష్టం చేసింది.

23న సీబీఐ ఎదుటకు కార్తీ చిదంబరం

అవినీతి, ఫెరా ఉల్లంఘనల కేసుకు సంబంధించి ఈ నెల 23న సీబీఐ ఎదుట విచారణకు హాజరు కావాలని మాజీ కేంద్ర మంత్రి పీ చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరాన్ని శుక్రవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. తన తండ్రి, కాంగ్రెస్ నేత చిదంబరంను టార్గెట్ చేసిన ప్రభుత్వం కేసుల పేరుతో తనను వేధింపులకు గురిచేస్తున్నదని కార్తీ చేసిన ఆరోపణలను కోర్టు తోసిపుచ్చింది. ప్రముఖ రాజకీయ నేతలను టార్గెట్ చేయడం ఫ్యాషన్‌గా మారిందని కార్తీ న్యాయవాది గోపాల్ సుబ్రమణియన్ వాదించారు. కార్తీ తన వాదనలను సమర్థించుకుంటున్న క్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహార్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌లతో కూడిన సుప్రీం బెంచ్ జోక్యం చేసుకుంది.

'మీరు చాలా మంచివారు కాబట్టి మీరు సీబీఐ ఎదుట హాజరుకానని చెప్పదలుచుకున్నారా' అని బెంచ్ కార్తీ చిదంబరాన్ని ప్రశ్నించింది. సీబీఐ ఎదుట హాజరయ్యేందుకు తాను భయపడటం లేదని..అయితే తనకు భద్రత కావాలని కార్తీ చిదంబరం ఈ సందర్భంగా కోర్టును కోరారు. న్యాయవాదితో కలిసి సీబీఐ ఎదుట హాజరయ్యేందుకు కోర్టు అనుమతించింది. అయితే విచారణ సమయంలో న్యాయవాది దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. మరోవైపు కార్తీ లుక్ అవుట్ నోటీసుపై మద్రాస్ హైకోర్టు జారీ చేసిన స్టే ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది.

# భారత్‌కు సహకరిస్తాం

జపాన్ నిశితంగా పరిశీలిస్తున్నదని హిరమత్సు తెలిపారు. ఇక ఈ అంశంలో ఇండియా పాత్రపై కూడా ఆయన స్పందించారు. భూటాన్‌తో ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాల కారణంగా భారత్ ఈ విషయంలో జోక్యం చేసుకున్నదని మాకు అర్థమైంది. దౌత్య మార్గాల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూస్తామని విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ చెబుతూనే ఉన్నారు. ఇదే సరైన వైఖరి అని మేం కూడా భావిస్తున్నాం అని హిరమత్సు చెప్పారు. డోక్లామ్‌లో రెండు నెలలుగా ఇండియా, చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే.

సెప్టెంబరు 13 నుంచి మూడు రోజులపాటు జపాన్ ప్రధాని షింజో అబే భారత్‌లో పర్యటించనున్నారు. ఆ సమయంలోనే ఆయన అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటిస్తారని కెన్జీ తెలిపారు. డోక్లాం విషయంలో చైనా దూకుడుగా వ్యవహరించి భారత్‌పై ఒత్తిడి చేస్తే మేం రంగంలోకి దిగుతామని చెప్పారు. భారత్‌లాగే జపాన్‌కి కూడా చైనాతో సరిహద్దు వివాదాలున్నాయి.

# వరదలతో నాలుగు రాష్ట్రాల్లో91 మంది మృతి

జిల్లాల పరిధిలో 93 లక్షల మంది ఇబ్బందుల పాలయ్యారు. తూర్పు మధ్య రైల్వే డివిజన్ పరిధిలో ట్రాక్‌లపై నీళ్లు నిలువడంతో 39 రైళ్లు రద్దు చేశారు. 504 సహాయ శిబిరాల్లో 2.14 లక్షల మంది తల దాచుకున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ఆరు ఉత్తర జిల్లాల్లో వరదలు తగ్గుముఖం పట్టినా గత 24 గంటల్లో 17 మంది ప్రాణాలు కోల్పోయారు.

వారిలో 15 మంది నీట మునిగి, మరో ఇద్దరు పాము కాటుకు గురై మరణించారు. బెంగాల్‌లోని ఉత్తర ప్రాంతం, అసోం రాష్ట్రాల పరిధిలో వరుసగా ఐదో రోజు కూడా రైలు సర్వీసులు రద్దు చేశారు. అసోంలోని 24 జిల్లాల పరిధిలో 2584 గ్రామాలు వరద నీటిలోనే మగ్గుతున్నాయి. తాజాగా పది మంది మరణించడంతో మొత్తం మ ృతుల సంఖ్య 133కి చేరుకున్నది. ఇప్పటికీ 21 జిల్లాల పరిధిలో 602 సహాయ శిబిరాల్లో 1,01, 035 మంది తలదాచుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో మూడురోజుల్లో 17మంది మ ృతి చెందారు. ఒడిశాలో వచ్చే 24 గంటల్లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది.

# చట్ట ప్రకారమే వ్యవహరిస్తున్నాం

వ్యవహరిస్తున్నామని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి కోర్టులో ఛార్జిషీట్లు దాఖలు చేస్తామని అకున్ తెలిపారు. ఫోరెన్సిక్ నివేదికల కోసం ఎదురు చేస్తున్నట్టు చెప్పారు. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతామని, సిట్ చేస్తోన్న దర్యాప్తునకు ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తోందని అన్నారు. పాఠశాలల్లో గురువులు విద్యార్థుల ప్రవర్తనను గమనించాలని సూచించారు. ఇప్పటివరకు విద్యార్థులు ఎవరికీ నోటీసులు ఇవ్వలేదని స్పష్టంచేశారు. సామాజిక బాధ్యతతోనే డ్రగ్స్ దుష్పరిణామాలను ప్రజలకు వివరిస్తున్నామని, డ్రగ్స్‌పై అవగాహన కల్పించేందుకు విద్యా సంస్థలు కూడా ముందుకు వస్తున్నాయని అన్నారు.

# గ్రామాలు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



అన్ని రంగాలలోను అభివృద్ధి పరుస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు అండగా ఉండాలన్నియు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి , ఎంపిపి పైల సింహాచం, వైస్ ఎంపిపి బలగం వెంకట్రావ్, మాజీ ఎంపిపి పైల బలరాం, గ్రామ సర్పంచ్ అడపా జానకి రమణమ్మ, ఎంపిటిసి యలకల పద్మ, గ్రామ పెద్దలు అడపా సూర్యనారాయణ, యలకల వెంకటనాయుడు, గరివిడి ఎంపిటిసి కింతాడ రవికుమార్, టిడిపి నేతలు బలగం. శ్రీనివాస్, ఎస్. సురేష్‌కుమార్, మహంతి రమణ మూర్తి, ఎంపిడిఓ అన్నపూర్ణదేవి, ఎమ్.ఇ.ఓ. పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ పార్కులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి

వరుణ్‌పార్కు, స్కల్పచర్ పార్క్, కోస్టల్ బ్యాటరీ పార్కులను సందర్శించి పలు సూచనలు చేశారు. అన్ని పార్కులకు చిన్న చిన్న మరమ్మత్తులు నిర్వహించి అవసరమైన చోట రీపెయింటింగ్ చేయాలని పేర్కొన్నారు. ఆర్.కె.బీచ్ లో షాపులను తొలగించాలని సూచించారు. అనవసరమైన వస్తువులు బాక్సులు తొలగించి బీచ్ పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని ఏసిపి వెంకటేశ్వరరావు, ఏసిపి అమ్మాజీలను ఆదేశించారు. ఆర్.కె.బిచ్ పరిసరాలను మరింత పరిశుభ్రంగా ఉంచటంతోబాటు సుందరీకరించాలని ఏడిహెచ్ దామోదర్‌ను, ఇ.ఇ మహేష్‌కు సూచించారు. అన్ని పార్కులలో డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని, పాడైన ప్లే ఎక్విప్‌మెంట్‌ను రీప్లేస్ చేసి పిల్లలు ఆడుకోడానికి అనువుగా తీర్చిదిద్దాలని కోరారు. పార్కులను పర్యాటకులు, ప్రజలు విశ్రాంతిగా వినియోగించుకొనేలా రూపొందించాలని ఆదేశించారు. పనికిరాని పోస్టర్లను తీసివేయాలని, విద్యుత్ దీపాలను అమర్చాలని పేర్కొన్నారు.

పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏడిహెచ్ దామోదర్, ఇఇలు మహేష్ , మోహర్ బాబా, రత్నాలరాజు, ఏసిపిలు వెంకటేశ్వరరావు, అమ్మాజీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, శ్రీనివాస్, అప్పలరాజులు, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింహాద్రిపై
# వీనులవిందుగా సాముహిక వరలక్ష్మీవ్రతాలు

సింహాచలం :సింహగిరిపై నృసింహ మండపంలో శుక్రవారం సాముహిక వరలక్ష్మీవ్రతాలు ఘనంగా ముగిసాయి. 4వ శ్రావణ శుక్రవారం సాముహిక వ్రతంలో 1200 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో అత్యంత వేడుకగా వరలక్ష్మీవ్రతాన్ని సింహాద్రిపై జరుపుకున్నారు. వరలక్ష్మి వ్రతాన్ని జరపటం ద్వారా పసుపుకుంకుమలు చిరకాలంగా ఉంటాయని, సకల సంపదలు కలుగుతాయని, సంతానప్రాప్తి కలుగుతుందని మహిళల ప్రగాఢ విశ్వాసం. దేవాదాయ ధర్మాదయా శాఖ ఆదేశాల మేరకు సింహాద్రిపై సాముహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించటం జరుతుందన్నారు అని కార్యనిర్వహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ తెలిపారు. సాముహిక వరలక్ష్మీవ్రతలలో పాల్గోన దలచిన ముత్తైదువులకు పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, అరటిపళ్ళు ,విడిపూలు, దీపారాధన కు కావలసిన నునె,వత్తులు దేవస్థానం వారు ఉచితముగా ఏర్పాటుచేసిందన్నారు. పూజ(వ్రతం) అనంతరం రవిక, గాజులు, ప్రసాదములు అర్చకస్వాములు ముత్తైదువులకు అందజేశారు. కార్య నిర్వాహణాధికారి ఆదేశాల మేరకు అధికారులు వ్రతంలో పాల్గొనన మహిళలకు వరహ లక్ష్మీనృసింహ స్వామివారి దర్శనంను ఉచితంగా కల్పించారు. సాముహిక వ్రతంలో పాల్గొన్న మహిళలకు కొండపైకి, కొండ క్రిందకు ఉచితముగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. సాముహిక వరలక్ష్మీవ్రతలలో పాల్గోన దలచిన ముత్తైదువులు తమతోపాటు కలశ చెంబు (రాగి/ఇత్తడి/స్టీల్), దీపారాధనకు కుందె, ఓ పళ్ళెం వెంట తెచ్చుకున్నారు.

కార్యనిర్వహణాధికారి కోడూరి అచ్చుత రామ చంద్రమోహన్ మాట్లాడుతూ సాముహిక వరలక్ష్మీవ్రతం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులతో మాట్లాడుతూ భార తీయ ధార్మిక జీవనం అనుసరణీయమని, సమష్టి జీవన విధానానికి మన పండుగలు నిదర్శనమని పేర్కొన్నారు.



37వ వార్డు సురేష్ రాంనగర్ కొండవాలు ప్రాంతాలలో గురువారం పలు అభివృద్ధి పనులకు గౌరవ శాసనసభ సభ్యులు పి.విష్ణుకుమార్‌రాజు చేతుల మీదుగా శంకుస్థాపనలు జరిగాయి.
ఎస్సీ, ఎస్టీ నిధులు మంజూరయ్యాయి.
రక్షణ గోడలు, కాలువలు మరియు సిసిరోడ్లుకు సుమారు పదహారు లక్షల రూపాయల పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో భాజపా వార్డు అధ్యక్షులు కొరిబిల్లి విజయ్, గంకల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసికి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి

**సిపిఐ(ఎం)**



విశాఖపట్నం : గడిచిన ఐదున్నర ఏళ్ళ నుండి మహా విశాఖ నగర పాలక సంస్థకి ఎన్నికలు జరపకుండా ప్రత్యేక అధికారి పాలనలో కొనసాగుతున్నది. ఇది 73,74 రాజ్యంగ సవరణకి విరుద్దం. పూర్తిగా అప్రజాస్వామికం. తక్షణమే జివిఎంసికి ఎన్నికలు నిర్వహించాలని కోరుచున్నాం. జివిఎంసిలో భీమిలి, అనకాపల్లి మున్సిపాలిటీల్లో విలీనంపై హైకోర్టులో కేసులు ఉన్నాయి. ఈ కేసులు పరిష్కారం కాకుండానే రాష్ట్ర ప్రభుత్వం విలీన ప్రాంతాలను కూడ కలిపి జివిఎంసికి వార్డుల సంఖ్యను నిర్ణయిస్తూ 311 జివోను విడుదల చేసింది. ఈ చర్య వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఈ జివోలో పేర్కొన్న విధంగా చూస్తే భీమునిపట్నంకు మిగిలిన జివిఎంసి ప్రాంతానికి కనెక్టవిటీ కూడా లేదు. ఇది మరొక కొత్త సమస్య. దీనికి పరిష్కారంగా మరి కొన్ని గ్రామాలను విలీనంచేస్తే ఇంకొక సమస్య ఏర్పడి మరి కొన్ని సంవత్సరాలు ఎన్నికలు జరగ కుండా పోయే అవకాశం ఉంటుంది.ఈ నేపథ్యంలో అనకాపల్లి, భీమునిపట్నం మున్సిపాలిటీలతోపాటు, మరో 5 పంచాయితీ లను విలీనం నుండి తొలగించి 2012 ఫిబ్రవరి 25 నాటి పాత జివిఎంసికి ఎన్నికలు నిర్వహించే చర్యలు చేపట్టటమే పరిష్కారంగా కనిపిస్తున్నది. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కి కూడా నేడు విలీన ప్రాంతాలను మినహాయించి ఎన్నికలు జరుగుచున్నాయి.

ఈ ఎన్నిక కూడా హైకోర్టు తీర్పుతో జరుగు చున్నది. కనుక విలీనం చేసిన అనకాపల్లి, భీమునిపట్నం మున్సిపాలిటీలను, 5 పంచా యితీ లను మినహాయించాలి. పాత జివిఎంసికి వెంటనే ఎన్నికలు జరపించాలని సిపిఐ(ఎం) కోరుచున్నది.

### కొత్తకోట పంచాయతీకి 600 ఎల్ఇడి బల్బులు



రావికమతం : ప్రభుత్వం కొత్తకోట మేజర్ పంచాయతీకి 600 ఎల్ఇడి బల్బులు అందజేసింది. దీన్ని సర్పంచ్ కోట నీలవేణి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో కృష్ణమోహన్ మాట్లాడుతూ వినాయక చవితి లోపు వీటిని పంచాయతీలో అమర్చేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కోబల్బు 4వేలు ధర అన్నారు. బల్బులు ఆగిపోయిన 33 గంటల్లో బాగు చేస్తారన్నారు.

దీని ద్వారా కొత్తకోట పంచాయతీలో కాంతులు విరజుమ్ముతాయని చెప్పారు.

## నంద్యాల ఉప ఎన్నికల్లో
# తెదేపా గెలుపు ఖాయం

-గాజువాక ఎమ్మెల్యే పల్లా



గాజువాక: నంద్యాల ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి భూమా బ్రహ్మానందరెడ్డి గెలపు ఖాయమని స్థానిక తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కర్నూలు జిల్లా నంద్యాల నియోజక వర్గంలో తెదేపా చేపట్టిన ప్రచారంలో ఎమ్మెల్యే పల్లా పాల్గోన్నారు. జరగనున్న ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్ధి గెలుపును కోరుతూ 31వ వార్డులోని గన్నవరం ఊరుల్లో ప్రచారం చేసారు. తమ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమమే తమ అభ్యర్థి గెలుపుకు దోహద పడతాయన్నారు. మచ్చలేని నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నంద్యాల ప్రజలు అత్యంత విశ్వాసంగా ఉన్నా రని, ఏ చోటకి వెళ్ళిన తమ అభ్యర్ధికి నిరాజనాలు పలుకుతున్నారని తెలిపారు. వైకాపా అభ్యర్ధి ఓటమి ఖాయమని జోష్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవింద్‌రెడ్డి, తెదేపా నాయకుడు నల్లూరి సూర్యనారాయణ పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం


-గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య



గాజువాక: పాతగాజువాక కర్ణవాని పాలెం గ్రామంలో గల శ్రీకృష్ణ దేవారాయ సంక్షేమ సేవా సంఘం, శ్రీ కృష్ణ దేవరాయ చారిటబుల్ ట్రస్ట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసారు. శుక్రవారం నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకారంలో గౌరవ అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ప్రమాణ స్వీకారం చేసారు. అధ్యక్షులుగా మండలి శేషగిరిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇందల వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా కరణం రెడ్డి నరసింగరావు, కోశాధికారిగా దుంగా వరప్రసాద్‌రావు, ప్రదాన కార్యదర్శిగా వరహాలరావు, కార్యదర్శిగా కరణం కనకారావు, సహాయ కార్యదర్శిగా పిల్లా వెంకటేశ్వరరావు, శ్రీ కృష్ణ దేవరాయ చారిటబుల్ ట్రస్టుకి ట్రస్టీలుగా గొల్లపల్లి సుబ్రమణ్యం, మేనేజింగ్ ట్రస్టీగా పాండ్రంకి జయరాజునాయుడు, ట్రెజరర్‌గా రాజాన రామారావు, ట్రస్టీలుగా నీరుకొండ రామచంద్రరావు, జయంతి సత్యన్నారాయణ, ఇందల ఈశ్వరరావు, తాటికొండ కాళేశ్వరరావు, పిల్లి రామ్మోహన కుమార్, సంద్రాన దేముడు, ఆర్. ప్రసాద్, జనపరెడ ఎరుకు నాయుడు, సంద్రాన నూకరాజు, గొంతిన సత్యవతి, కరణం బాబూరావు, కరణంరెడ్డి రామారావు, బలిరెడ్డి అప్పారావు ప్రమాణ స్వీకారం చేశారు. వీరందరితో మాజీ ఎమ్మెల్యే, శ్రీ కృష్ణ దేవరాయ సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు చింతలపూడి వెంకట్రామయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ మనమందరం కలిసి ఐక్యతగా ఉండి, కే.టి.బి సంక్షేమానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. గతంలో కే.టి.బి సంక్షేమానికి చాలా మంది పాటుపడ్డారని, అలాగే తన ఎమ్మెల్యే నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సంఘాన్ని ఆధునీకరిం చేందుకు అందరి సహకారం కావాలని కోరారు. సౌత్‌బెల్ట్‌లో గల కాపు, తెలగ, బలిజి, ఒంటరి, తూర్పుకాపు కులాల కుటుంబాల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని
# బర్తరఫ్ చేయాలి

### ఏ.యూలోని అంబేడ్కర్ విగ్రహానికి వై.యస్.ఆర్.యస్.యు. వినతిపత్రం



విశాఖపట్నం : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఏ.యూ.లో ఉన్న డా॥బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత సంఘాలు, విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ సంఘాలు మద్దతు పలికాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వై.యస్.ఆర్.యస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ 70 ఏళ్ళు నుండి రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని విషం కక్కటంలో మంత్రి కుల దురహంకారం ఉందన్నారు. దళితులకు రిజర్వేషన్లు కల్పించిన రాజ్యాంగమే అక్షర జ్ఞానం లేని ఆదినారాయణ రెడ్డికి మంత్రిపదవి ఇచ్చిం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాజ్యంగం పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా ఆదినారాయణ రెడ్డిని పదవి నుంచి తొలగించి, దళితులపట్ల చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు. ప్రభుత్వం సుమోటోగా స్వీకరించి ఆదినారాయణరెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ విషయంలో గవర్నర్ జోక్యం చేసుకొని ఆదినారాయణరెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యస్సీ, యస్టీ ఓట్లతో గెలిచిన మంత్రి ఆదినారాయణరెడ్డి దమ్మంటే రాజీనామా చేసి ఎం.ఎల్.ఏ. గా గెలవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా మంత్రి విషయము చంద్రబాబు జోక్యం చేసుకోకపోవటం సిగ్గుచేటు. కావున వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పకపోతే ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, టి.సురేష్‌కుమార్, యం.సురేష్‌కుమార్, విద్యార్థి నాయకులు కుమారస్వామి, జి.నాని, ఈశ్వర్, మధు, రాధా, శంకర్, గౌరీశంకర్, సూర్య, మధు, కోట, రాజశేఖర్, దళిత నాయకులు శ్యాం సుందర్, హెచ్.పి. నిరుద్యోగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మర్రివేముల శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఇజియస్ కన్వెర్జెన్స్ పనులు పూర్తి చేయాలి


**– జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం: ఎన్ఆర్ఇజియస్ కన్వెర్జెన్స్ పనులను నిర్ధేశించిన లక్ష్యాల ప్రకారం పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మండలస్థాయి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాలలో అంగన్వాడీ భవనాలు, సిసి రోడ్లు, గ్రామ పంచాయితీ భవనాలు, మొక్కలు నాటే కార్యక్రమం, పశు సంరక్షణ తదితర పనుల తీరుపై సమీక్షించారు. అంగన్వాడీ భవనాల నిర్మాణాలకు సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు లోపల పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణాలతో పాటు సిసి రోడ్లు నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మెటీరియల్ కాంపొనెంట్ కింద రోడ్లు పనులను పూర్తి చేయాలన్నారు. అన్ని మండలాల్లో లక్ష్యాలననుసరించి పిట్టింగ్ చేసి మొక్కలను నాటి వచ్చేవారం నాటికి పూర్తి చేయాలన్నారు. పనులలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ కల్యాణ్ చక్రవర్తి, పంచాయితీ రాజ్ యస్ఇ వేణుగోపాల్, డిఎఫ్ఓ సూర్యనారాయణ, డిఆర్‌డిఎ ఎపిడి ఇతర అధికారులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో మొరాయించిన బయోమెట్రిక్ యంత్రం



సింహాచలం: ఈ-హాజరు ఎంత చక్కగా అమలవుతుందో చెప్పడానికి ఇవే నిదర్శనాలు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు, సమయ పాలన కచ్చితంగా పాటించి పాఠశాలల పనితీరులో జవాబుదారీ తనం ఉండాలన్న ఉదాత్త లక్ష్యంతో బయోమెట్రిక్ విధానాన్ని అందు బాటులోకి తీసుకువచ్చినా ఇందుకు క్షేత్ర స్థాయిలో విభిన్న సమస్యలు ఎదురవుతున్నాయి. యంత్రాలు చాలాచోట్ల పని చేయక పడకేశాయి. వీటి పరిక రాలకు సంబంధించిన బ్యాట రీలు ఛార్జింగ్ నిలవడం లేదు. దీనికితోడు సాంకేతిక సమస్యలు వెంటాడుతున్నాయి.

ఫలితంగా ప్రభుత్వ బడుల్లో ముద్ర పడక సాధారణ పద్ధతి లోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదవు తుంది. సింహాచలం గురుకుల పాఠశాలలో బయో మెట్రిక్ యంత్రాలు పనిచేయక మొరా యిం చటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నానా అవస్థలు పడుతున్నారు.

# లోన్‌మేళాలో తెలుగు తమ్ముళ్లు ఓవర్ యాక్షన్‌తో స్వల్పవివాదం



సింథియా: మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, బ్రహ్మణ కార్పోరేషన్ల ద్వారా బ్యాంకర్లు నిర్వహించిన లోన్‌మేళాలో స్వల్ప వివాదం చోటు చేసుకుంది. జీవీయంసీ ఆధ్వర్యంలో జరుగుతన్న ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు కొంతమంది అజమాయిషీ చేస్తుండడంతో స్థానిక కాపు నాయకులు అధి కారులను నిలదీసారు. దీంతో తెదేపా నాయకులు వాగ్వా దానికి దిగారు. అయితే ఆ ప్రాంతంలో ఉద్రిక్తిత నెల కొందనే సమాచారంతో మల్కా పురం పోలీసులు సంఘటన స్థాలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అజమాయిషీ చేస్తున్న తెలుగు తమ్ముళ్ళను అధికారుల వద్ద నుంచి పంపిం చేయడంతో వివాదం సద్దు మణిగింది. అయితే ఇటీవల ప్రతీ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్ళు వేలు పెట్టడం, అందిన కాడికి దోచు కోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలలో తెలుగు తమ్ముళ్ళు చేస్తున్న ఓవర్ ఏక్షన్ వలన లబ్దిదారులకు నష్టం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించే ఏ కార్యక్రమానికైన వీరు అడ్డుగా నిలవడం, వీరిజేబులు నింపితేనే అధి కారుల ప్రసన్న జరుపుకునే విధంగా ప్లాన్ సెట్ చేసు కుంటున్న తీరుపై లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్లు పంపిణీ, ఇళ్ళ మంజూరుకు ఆన్ లైన్‌లో నమోదు, జీ.ఓ. 296 ద్వారా పట్టాల మంజూరు వరకు చేతివాటాన్ని తెలుగు తమ్ముళ్ళు ప్రదర్శిం చడంపై లబ్దిదారులు ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. ప్రదానంగా జన్మభూమి కమిటీ సభ్యుల తీరు మరీ దారుణంగా ఉందని విమర్శిస్తున్నారు.

అధికారం చేపట్టి మూడున్నర సం. అయినా తెలుగు తమ్ముళ్ళ తీరు మారకపోవడం దారుణంగా ఉందని, దీనిపై స్థానిక ఎమ్మెల్యే గణబాబు దృష్టి పెట్టాలని, లేక పోతే తెదేపా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని స్థానికులు పలు ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# ప్రైవేటు స్కూల్స్ పైసా వసూల్

అరకులోయ :మండలంలో గల ప్రైవేటు స్కూల్ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్న విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక ఫీజులు పై ప్రభుత్వం అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. కొన్ని పాఠశాలలు అయితే ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు ఉన్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధిక ఫీజులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలను ప్రభుత్వ గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### బ్లూవేల్.. ప్రాణాంతక క్రీడ

మానసికంగా బలహీనులమైన పిల్లలే సోషల్ మీడియాలో బ్ల్యూ వేల్ వంటి ప్రాణాంతక క్రీడలకు బలవుతున్నారు. దీనిలో తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉన్నది. ఎదిగీఎదగని మనస్తత్వం గల టీనేజ్ పిల్లలు విస్తారమైన డిజిటల్ ప్రపంచంలో అడుగుపెడుతున్నారు. వీరు రోజంతా కంప్యూటర్ దగ్గరే గడుపుతున్నారు. ఎదిగీఎదగని వయసులో తల్లిదండ్రుల మార్గదర్శకత్వం ఉండాలె. తల్లిదండ్రులు తమ పిల్లలను మరీ నిర్బంధం చేయనప్పటికీ, గమనిస్తూ ఉండాలె. కానీ స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు అప్పగించి వదిలిపెడుతున్నారు. తల్లిదండ్రులు రోజుకు గంటసేపు కూడా పిల్లలతో గడుపడం లేదు.

ప్రజల జీవనాన్ని మరింత సౌకర్యవంతం చేయవలసిన సాంకేతిక పరిజ్ఞానం వెర్రితలలు వేస్తున్నది. మెత్తని కత్తితో మానవుల కుత్తుకలను కోస్తున్నది! కంప్యూటర్లు, ఇంటర్‌నెట్, స్మార్ట్‌ఫోన్లు మనిషి జీవితంలోకి ప్రవేశించి అరచేతిలో వైకుంఠాన్ని చూపించాయి. అంతులేని సమాచారం, విస్తృతమైన మానవ సంబంధాలు మనిషిని మరింత చైతన్యవంతుడిని చేయాల్సింది. కానీ ఉద్వేగాలు లేని, సృజనాత్మకత కొరవడిన మొద్దులుగా మారుస్తున్నాయి. బేలతనంతో బ్ల్యూ వేల్ క్రీడలో ప్రాణాలను బలిపెట్టుకునే స్థాయికి దిగజారుస్తున్నాయి. ఎక్కడో ఉండి సోషల్ మీడియాలో నిర్వాహకుడు చెప్పే కొద్దీ పిల్లలు స్వీయ హింసకు పాల్పడుతూ, చివరికి ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. బ్లూవేల్ గేమ్ అనేది సోషల్ మీడియా గ్రూప్‌లలో సాగే ఒక ప్రాణాంతక క్రీడ. నిర్వాహకులు అందులో పాల్గొన్న వారి చేత తమ శరీరాన్ని బాధించుకునే పని రోజుకొకటి చేయిస్తుంటారు. యాభై రోజుల పాటు ఈ వికృత క్రీడ సాగిన తరువాత, ఆత్మహత్యవైపు పురికొల్పుతారు. బ్ల్యూవేల్ గేమ్‌తోనే ఈ సమస్య మొదలు కాలేదు. సోషల్ మీడియాలో ఇటువంటి క్రీడలు ఉన్నాయి. ఈ ప్రాణాంతక క్రీడను నిరోధించినా పిల్లల జీవితాన్ని ఈ సాంకేతిక పరిజ్ఞానం ఎక్కడికి తీసుకుపోతున్నదనేది చర్చించాల్సిన అంశమే. పిల్లల ఆలోచనా శక్తిని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దవలసిన పరిజ్ఞానం వారిని జీవ రహితంగా మార్చివేయడం ప్రమాదకర పోకడ. విస్తృతమవుతున్న డిజిటల్ ప్రపంచంలో అవకాశాలను అంది పుచ్చుకోవడం, అవాంఛనీయ పోకడలకు దూరంగా ఉండటం ఎట్లా అనేది పిల్లలకు నేర్పడంలో సమాజం విఫలమవుతున్నది. పిల్లలను వేధిస్తున్న సామాజిక ఆర్థిక సమస్యలకు సాంకేతికత వికృత పోకడలు తోడైనప్పుడు విపత్కర పరిణామాలు సంభవిస్తున్నాయి. బ్ల్యూ వేల్ గేమ్ పిల్లల ఉసురు తీసుకుంటున్నది కనుక ఇటువంటి ప్రాణాంతక క్రీడలను అరికట్టవలసిందే. కానీ పిల్లల ఆత్మహత్యలకు కారణం ఈ క్రీడలు మాత్రమే అనే తప్పుడు నిర్ధారణకు రాకూడదు. ఈ ప్రాణాంతక క్రీడలతో నిమిత్తం లేకుండా దేశంలో పిల్లల ఆత్మహత్యలు సాగుతున్నాయి. వాటిలో కొన్నింటికి ఈ క్రీడలు ఊతంగా మారాయి. మన దేశంలో సగటున ప్రతి గంటకు ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటున్నాడు. 15 నుంచి 29 ఏండ్ల మధ్యన గల వారి ఆత్మహత్యలలో ప్రపంచంలోనే దేశం మొదటి స్థానంలో ఉన్నదని కొన్నాళ్ళ కిందట ఒక నివేదిక వెల్లడించింది. దేశంలోని ఆత్మహత్యలలో మూడో వంతు యువత పాల్పడినవే. 2015లో దాదాపు తొమ్మిది వేల మంది యువతీయువకులు ఆత్మహత్యకు పాల్పడినట్టు గణాంకాలు సూచిస్తున్నాయి. అయినా దీనినొక సమస్యగా సమాజం, ప్రభుత్వం గుర్తించడం లేదు. ఆర్థిక పరిస్థితులు, చదువులు యువత మీద తీవ్రమైన ఒత్తిడిని పెంచుతున్నాయి. కోచింగ్ వ్యాపార కేంద్రాలకు నిలయమైన రాజస్థాన్‌లోని కోటాలో ఆత్మహత్యలు అనేకం జరుగడం గమనార్హం. వాస్తవదూరమైన లక్ష్యాలు నిర్దేశించడం వల్ల పిల్లలపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. కొన్ని పేరు పొందిన విద్యా సంస్థలలో సీటు రాకపోతే ఇక జీవితమే లేదన్నట్టుగా ప్రచారం సాగుతున్నది. దీంతో సీటు తెచ్చుకోలేని విద్యార్థులు తాము విఫలమయ్యామనే ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కొందరు పరీక్ష రాయకముందే ఒత్తిడి భరించలేక ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. జీవితంలో నిలదొక్కుకోలేని యువకులు, ఆర్థికంగా దుర్భర పరిస్థితుల నుంచి బయటపడలేనివారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మానసికంగా బలహీనుల మైన పిల్లలే సోషల్ మీడియాలో బ్ల్యూ వేల్ వంటి ప్రాణాంతక క్రీడలకు బలవుతున్నారు. దీనిలో తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉన్నది. ఎదిగీఎదగని మనస్తత్వం గల టీనేజ్ పిల్లలు విస్తారమైన డిజిటల్ ప్రపంచంలో అడుగుపెడుతున్నారు. వీరు రోజంతా కంప్యూటర్ దగ్గరే గడుపుతున్నారు. ఎదిగీఎదగని వయసులో తల్లిదండ్రుల మార్గదర్శకత్వం ఉండాలె.

## పెదగంట్యాడలో గంగవరం పోర్టు పర్యవేక్షణలో 'వనం-మనం మహోత్సవం'



గాజువాక: పెదగంట్యాడ మండలం వెంకన్నపాలెం గ్రామంలో శుక్రవారం గంగవరం పోర్టు పర్యవేక్షణలో "వనం -మనం మహోత్సవం"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వర్తక సంఘం అధ్యక్షులు తిప్పల చినఅప్పారావు పాల్గొని మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న వనం- మనం కార్యక్రమాన్ని కాలుష్య కోరల్లో చిక్కుకున్న వెంకన్నపాలెం గ్రామంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. 'పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు' అనే నినాదంతో గ్రామస్తులు మొక్కలు నాటడమే కాకుండా, అవి పెరిగి పెద్దయ్యే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం కొబ్బరి మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోర్టు హెచ్.ఆర్.డి అధికారులు జి.శ్రీనివాసరెడ్డి, మురళి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై తూర్పు కోస్తా రైల్వే సదస్సులు



విశాఖపట్నం : తూర్పు కోస్తా రైల్వే స్వచ్ఛ పక్షోత్సవాల్లో బాగంగా శుక్రవారం వాల్తేరు డివిజన్‌లోని పారిశుద్ధ్యము, రైల్వే కాలనీలు, ఇతర రైల్వే సంస్థల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచుటకు గూర్చి పలు సదస్సులు కార్యశాలలు నిర్వహించారు.

పారిశుద్ధ్యంపై సదస్సుకు విశాఖ రైల్వే స్టేషనులోనూ, పరిశుభ్రతపై అవగాహన కార్యశాలలను రైల్వే కాలనీలు, విశ్రాంతి గృహాలు, డార్మిటరీలు, రన్నింగ్ రూములు, ఆసుపత్రులు మరియు హెల్త్ యూనిట్లు, కళాశాలలు, మరియు పాఠశాలల్లో నిర్వహించారు. అలాగే రైల్వే ప్రయాణీకులలో సంభాషించి, రైల్వే స్టేషన్లు, రైళ్ల పారిశుద్ధ్యంపై అడిగి తెలుసుకున్నారు. పేపరు లేని ప్రయాణంపై ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గీతం పరిశోధకురాలికి యురోపియన్ అవార్డు

సాగర్‌నగర్ : గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయో కెమిస్ట్రీ బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శాంతిలత పాండ్రంగి ప్రతిష్టాత్మక యురోపియన్ అవార్డుకు ఎంపికయ్యారు. యురోపియన్ మాలిక్యులర్ బయాలజీ ఆర్గనైజేషన్ డాక్టర్ శాంతి లతను బర్సరీ అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రకటించింది. కేన్సర్ స్టెమ్‌సెల్స్ పై విస్త ృత అధ్యయనాలు జరుపుతున్న డాక్టర్ శాంతి లత రొమ్ము కేన్సర్‌పై రెండు విశిష్టమైన కేన్సర్ సెల్‌లైన్స్‌ను పరిశోధనలో గుర్తించారు. కేన్సర్ చికిత్సా విధానంలో అంతర్జాతీయంగా ప్రయోజనం కలిగించేలా పరిశోధనలను కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 25 నుంచి 29వ తేది వరకు క్రొయేషియా లో జరగనున్న అంతర్జాతీయ సదస్సులో తన పరిశోధనా ఫలితాలను డాక్టర్ శాంతిలత సమర్పించనున్నారు.

స్టెమ్‌నెస్ ఇన్ బ్రస్ట్ కేన్సర్ స్టెమ్‌సెల్స్ అనే అంశం పై అధ్యయన ఫలితాలను వెల్లడించనున్నారు. భారతదేశం నుంచి యురోపియన్ అవార్డుకు ఎంపికైన ఏకైక పరిశోధకురాలు డాక్టర్ శాంతిలత కావడం విశేషం. కాగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి శుక్రవారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ శాంతిలతను అభినందించారు.

## ఆధునిక సమాజానికి అనుగుణంగా కోర్సుల నిర్వహణ

### జిఎస్‌టి శిక్షణ రెండో బ్యాచ్ ప్రారంభం



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆధునిక సమాజానికి అవసరమైన కోర్సులను నిర్వహించడం జరుగుతోందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. శుక్రవారం రాత్రి ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో జిఎస్‌టిపై నెల రోజుల శిక్షణ తరగతుల రెండవ బ్యాచ్‌ను ఆయన ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అమలవు తున్న జిఎస్‌టి స్వరూపం, వినియోగాన్ని తెలిపే విధంగా నూతన కోర్సును ప్రారంభించడం జరుగుతోం దన్నారు.

కోర్సు ప్రారంభానికి విభాగం చూపిన చొరవను ఆయన అభినందించారు. ఈ రంగంలో నిపుణులను తీర్చిదిద్దే దిశగా కోర్సు ఉపకరిస్తుందన్నారు. ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉండే విధంగా సాయంకాల వేళల్లో కోర్సును నిర్వహించడం మంచి పరిణామమన్నారు.

శిక్షణ కార్యక్రమం ప్రత్యేకతను విభాగాధిపతి ఆచార్య కె.రామ మోహన రావు వివరించారు.

కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, శిక్షణకు హాజరైన ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయులుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : శ్రావణ : తిథి : ద్వాదశి ఉ. 6.13 త్రయోదశి రా.తె. 3.53
పునర్వసు రా. 7.19 వ.ఉ. 8.04ల 9.34 వ.ఉ. 80.4 ల9.34

శనివారం
19-08-2017

**మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్య వేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

## సంకీర్తన

### స్వామి కన్నా నామమే మిన్న

అయోధ్యా నగరంలో శ్రీరామచంద్ర భగవానుడు రాజ దర్బారులో విరాజిల్లుతున్నాడు. దేవర్షి నారదుడు, విశ్వామిత్రుడు, వశిష్ఠాది మహర్షులెందరో ఉన్న ఆ సభలో ఒక ధార్మిక విషయం మీద చర్చ కొనసాగుతోంది. ఉన్నట్టుండి నారద మహర్షి భగవంతుడు గొప్పవాడా? భగవన్నామం గొప్పదా? అన్న సమస్యను లేవనెత్తాడు. దానిపై అక్కడ వాగ్వివాదం చెలరేగింది. కాలం గడుస్తున్నదే గాని ఋషి గణం ఒక నిర్ణయానికి రాలేకపోయారు. అదే సమయంలో హనుమంతుడు ఆ సభలోకి అడుగుపెట్టాడు. అతన్ని చూడగానే దేవర్షి మదిలో ఓ ఆలోచన మెరిసింది. వెంటనే ఆయన వాయు పుత్రుని వద్దకెళ్ళి, మహావీరా! ఇప్పుడు నీవు శ్రీరామునితోబాటు ఋషి వర్యులందరికీ నమస్కరించు. ఒక్క విశ్వామిత్రునికి మాత్రం నమస్కరించవద్దు. కారణం తర్వాత చెబుతాను అన్నాడు. నారదుని మాట కాదనలేక ఆయన చెప్పినట్టు చేశాడు హనుమ. విశ్వామిత్ర మహర్షి మనస్సు చివుక్కుమంది. అది కనిపెట్టిన నారదుడు ఒక్క అంగలో విశ్వామిత్రుని చెంత చేరి, మహర్షీ! హనుమంతునికి ఎంత గర్వమో చూశారా? నిండు సభలో మీకు తప్ప అందరికీ నమస్కరించాడు. మీరు తక్షణం అతడిని శిక్షింపజేయాలి! అన్నాడు.

దాంతో విశ్వామిత్రుడు అగ్నిహోత్రుడయ్యాడు.

ఆయన శ్రీరాముని సమీపించి, రాజా! నీకళ్ళెదుటే ఆంజనేయుడు నన్ను ఘోరంగా అవమానించాడు. కనుక రేపు సూర్యుడు అస్తమించే లోగా నీ చేతులతో అతనికి మరణదండన విధించాలి! అని ఆజ్ఞాపించాడు. శ్రీరాముడు నిశ్చేష్టుడయ్యాడు... అనన్య భక్తుడైన మారుతికి మరణదండన విధించడమా?... ఇది తనకు సాధ్యమయ్యే పనేనా... ఏమిటీ సంకట పరిస్థితి?... చాలాసేపు మథనపడి చివరకు గురువాజ్ఞ పాటించక తప్పదని నిర్ణయించుకున్నాడాయన. ఈ విషయం కొద్దిసేపట్లోనే నగరమంతా వ్యాపించింది. హనుమంతునికి మహాదుఃఖం కలిగింది. నారదుని చూస్తూ దేవర్షీ! మీరు చెప్పినట్టు చేసినందుకు ఇదా ఫలితం? భగవానుడు రేపు నన్ను వధిస్తాడు. ఇప్పుడు నేనేం చెయ్యాలి? అన్నాడు రుద్ధమైన కంఠంతో. అప్పుడు నారదుడు హనుమంతా! భయపడకు.

రేపు బ్రహ్మ ముహూర్తంలో సరయూ నదిలో స్నానంచేసి, చేతులు జోడించి శ్రీరామ జయ రామ జయ జయ రామ అని జపించు. విశ్వాస పూర్వకంగా చెబుతున్నాను. నీకెటువంటి ప్రమాదం జరగదు! అని అభయమిచ్చాడు. మరునాడు సూర్యోదయానికి పూర్వమే హనుమంతుడు సరయూ నదీ తీరానికి వచ్చాడు. స్నానమాచరించి నారద మహర్షి చెప్పిన విధంగా రామనామాన్ని జపించసాగాడు. జరగబోయే సంఘటన తిలకించడానికి మహర్షులతోబాటు అశేష జనం అక్కడికి వచ్చారు. శ్రీరాముడు హనుమంతునికి కొంత దూరంలో నిలబడి, కరుణార్ద్ర దృష్టితో చూస్తూ,



అనిచ్ఛాపూర్వకంగానే అతడిపై బాణాలను వర్షింపసాగాడు. అలా సూర్యాస్తమయం వరకూ శ్రీరాముడు బాణాలు వర్షింపజేస్తున్నా ఏ ఒక్కటీ శ్రీ రామనామం జపిస్తున్న మారుతిని బాధించలేకపోయింది. కుంభకర్ణాది మహారాక్షసులను వధించడంలో ఉపయోగించిన భయంకరాస్త్రాలు కూడా నిరుప యోగమయ్యాయి. ఇలా కాదని శ్రీరామ భగవానుడు బ్రహ్మాస్త్రాన్ని ఎత్తాడు. హనుమ చిరునవ్వుతో శ్రీరాముని చూస్తూ ఆత్మసమర్పణ చేసి, పూర్ణ్భావంతో ఆయన నామాన్ని జపిస్తూ స్థిరచిత్తంతో నిలబడిపోయాడు. పరిస్థితి గమనించిన నారదుడు విశ్వామిత్రుని చూస్తూ, మహర్షీ! ఇక మీరు మారుతిపై కోపాన్ని ఉపసంహ రించుకొని బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని నివారించండి. ఇప్పటికే శ్రీరాముడు అలసిపోయి ఉన్నాడు. ఇక్కడున్న అశేష జనవాహినితోపాటు మీరుకూడా శ్రీరామనామ మహిమను ప్రత్యక్షంగా చూశారు కదా! అన్నాడు చిరుదరహాసంతో. భగవంతుని కంటే భగవన్నామమే మిన్న అయినదని విశ్వామిత్రునితోపాటు అక్కడున్న యావన్మందికీ అర్థమైంది.

అది నిరూపించడానికే నారదుడీ గొడవను సృష్టించాడని తేటతెల్లమైంది... విశ్వామిత్రుడు శ్రీరాముని చేత బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని విరమింపజేశాడు. ఆనందంతో వచ్చి వాయుపుత్రుడు తన ప్రభువు చరణకమలాలపై వ్రాలిపోయాడు. పిమ్మట విశ్వామిత్రునికి ప్రణమిల్లాడు. ప్రసన్న వదనంతో విశ్వామిత్ర మహర్షి హనుమను ఆశీర్వదించి- సంపూర్ణ శ్రద్ధాభక్తులతో శ్రీరామనామాన్ని జపించేవారికి సర్వపాపాలు హరించబడతాయనీ, సకల శుభాలు కలుగుతాయని ప్రవచిం చాడు. అందుకే అడుగడుగునా ఈ కలియుగంలో పాపారాశులే కనబడుతున్నా సరే శ్రీరామ నామాన్ని జపిస్తే చాలు ఆ పాపరాశులు మనలను అంటవు. నిరంతరమూ రామనామంతో మనసు, తనువు పులకించేలా జపం చేయగలగాలి. ప్రహ్లాదుడు చెప్పినట్టుగా తింటున్నా, తాగుతున్నా, నిద్రిస్తున్నా, నడుస్తున్నా సరే ఎపుడైనా భగవంతుని నామాన్ని మాత్రం వదలరాదు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# కళ్యాణపులోవ నీరు పోయేదెలా..?

రావికమతం : కల్యాణపులోవ రిజర్వాయర్ నీరు విడుదల చేసి నేటికి 16 రోజులు కావస్తున్నా ఇంకా కొత్తకోట, దొండపూడి, గంపవానిపాలెం భూములకే పూర్తిస్థాయిలో నీరందలేదు. రూ.5కోట్లతో లైనింగ్ చేపట్టిన ఈ కాలువ ద్వారా నీరు వదిలిన 24 గంటల్లో శివారు భూములకు కాలువ నీరు అందాల్సి ఉంది. అయితే నేటికి శివారు భూములకు సరికదా సమీపంలో ఉన్న ఆయకట్టు భూములకూ పూర్తిస్థాయిలో నీరు అందటం లేదు. కాలువ పొడవు 13కిలో మీటర్లు కాగా 6వ కిలో మీటరు వద్దకూ ఇంకా నీరు రాలేదు. ఎండలు గట్టిగా కాస్తుండటంతో పొలాల్లో నీరు ఎక్కడికక్కడ ఇంకిపోతోంది. దీంతో భూముల ద్వారా వస్తున్న నీరు చాలక ఎగువ ఆయకట్టు రైతులు కాలువ నీటికి ఎక్కడికక్కడ అడ్డంకులు వేస్తున్నారు. నిబంధనలుకు విరుద్దంగా కాలువకు అడ్డంగా గట్టు వేసేస్తుండటంతో నీరు కింది ఆయకట్టుకు చేరడం లేదు. వాస్తవంగా శివారు ఆయకట్టు అంటే మర్రివలస, కన్నంపేట, వమ్మవరం గ్రామాల్లోని భూములే పేరుకే ఆ భూములు ఆయకట్టులో ఉన్నాయి

కానీ ఏనాడూ నీరంద లేదు. అయితే నేడు ఆ భూముల వరకూ కాదు కదా రిజర్వాయరకు సమీపంలో ఉన్న గంప వానిపాలెం శివారు భూములు, కొత్తకోట, దొండ పూడి భూములకూ ఇంకా నీరందలేదు. దీంతో అక్కడదమ్ము పనులు కావడం లేదు. మరో పక్క నారుడులు ముదురుతున్నాయి. ఇప్పటికైనా అడ్డుగట్టు తొలగించాలని కోరుతున్నారు.

### కోటి నలబై తొమ్మిది లక్షలు

# కరువు నిధులు విడుదల



లక్కవరపుకోట: 2016 ఆర్ధిక సంవత్సరం నకు సంబంధించి ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిన, వేపాడ, కొత్తవలస మండలలాకు రూ.1,49,94,330/-లు నిదులు విడుదల అయినట్లు శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి తెలిపారు.

శుక్రవారం స్థానిక తన నివాసంలో విలేకర్లుతో మాట్లాడుతూ వేపాడ మండలంలో 995 మంది రైతులకు 72 లక్షల 13 వేల 230 రూపాయలు, కొత్తవలస మండలం 1772 మంది రైతులకు 77 లక్షల 81 వేల 100 రూపాయలు దైతులు ఖాతాల్లో జమ అయినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో టి.డి.పి నియోజకవర్గ సమన్వయకర్త కె.బి.ఏ రాంప్రసాద్, ఎమ్‌పిపి కొల్లి వెంకట రమణమూర్తి, జడ్పిటిసీ కరెడ్ల ఈశ్వరరావు మండలపార్టీ అధ్యక్షుడు సిహెచ్ మల్లు నాయుడు, కొట్టాన విజయకుమారి తదితరులు వున్నారు.

# మా భూములు మాకు ఇప్పించండి

### పరవాడ తహశీల్ధార్‌కి తిక్కవాని పాలెం రైతులు వినతి

పరవాడ : పరవాడ మండలము ముత్యాలమ్మ పాలెం పంచాయితీ తిక్కవాని పాలెం రైతులు పరవాడ తహశీల్ధార్‌కు శుక్ర వారం వినతిపత్రం ఇచ్చారు.

అనంతరము రైతులు మాట్లడుతూ తిక్కవానిపాలెం గ్రామానికి అనుకొని వున్న సర్వే నెంబర్ 321/1 సుమారు ముప్పై ఐదుఎకరాలు మా రైతులువి వున్నాయి అన్నారు. కాని కొంతమంది వ్యక్తులు భూమిని ఆక్రమించుకొని అమ్మకాలు జరపడానికి చూస్తున్నారు. పరవాడ తహశీల్ధార్ స్పందించి భూము లుపై సమగ్ర విచారణ చేపట్టి రైతులుకు తగు న్యాయం చేయమని...

ఈశ్వరావు, మసేను, నూకరాజు, గంటాలమ్మ, రాజుయ్య, అప్పన్న, అమ్మోరు, రాజరావు తదితరులు కోరుచున్నారు.

# ముత్యాలమ్మపాలెంలో సమస్యలు తిష్ట

**- చోద్యం చూస్తున్న రాజకీయ నాయకులు**
**- పట్టించుకోని అధికారులు**
**- గ్రామస్తు లు ఖాళీ బిందెలతో నిరసన**



పరవాడ : పరవాడ మండలము ముత్యాలమ్మపాలెం గ్రామంలో రకరకాల సమస్యలు తిష్ట వేశాయి. నీరు, విద్యుత్, మురుగు, వీధి లైట్లు సమస్యలను గురించి గ్రామ పంచాయితీ అధికారికి గ్రామ సర్పంచ్ ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు అని గ్రామ స్తులు ఆవేదన చెందుతున్నారు.

ముఖ్యంగా నీటి సమస్య ఎక్కువుగా ఉంది. ఎన్‌టిఆర్ సుజల పథకం ద్వారా ఏర్పాటు అయిన వాటర్ ప్లాంట్ కూడా సరిగ్గా పని చేయటం లేదని అన్నారు. అందుకుగాను శుక్రవారం గ్రామస్తులు ఖాళీ బిందులతో పంచాయితీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. నీళ్ళు రాక మహిళలు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిరసన తెలిపిన వారిలో జి.అమ్మోరమ్మ, యస్.బంగారమ్మ, ఎం.దేముడమ్మ, యస్.నూక లమ్మ, సి.హెచ్. కోదండమ్మ,ఎమ్.రాజమ్మ, సి.హెచ్.నూకరత్నం తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికి అయిన సంబంధిత అధికారులు స్పందించి నీళ్ళు వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే 'మీతో మీఎస్పీ'



విజయనగరం: ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకుగును 'మీతో-మీఎస్పీ' కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11గం॥ల నుండి 12 గం॥ల వరకు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి.పాలరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి స్వయంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, బాధితుల సమస్యలను ఫోనులో అడిగి తెలుసుకున్నారు. సమస్యలను విన్న ఎస్పీ వాటిని పరిష్కరించేందుకుగాను వెంటనే చర్యలు కూడా చేపట్టారు. స్థానిక పట్టణం ప్రదీప్‌నగర్‌కు చెందిన నారాయణ అనే వ్యక్తి ఎస్పీగార్కి ఫోను చేస్తూ, స్థానిక పట్టణంలో గంటస్థంబం, కోట జం॥ ప్రాంతాల్లో కూరగాయల వ్యాపారులు రోడ్డు మీదనే వ్యాపారాలు నిర్వహించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ట్రాఫిక్ పోలీసులను చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పార్వతీపురం పట్టణంకు చెందిన ఒక వ్యకి& ఫోను చేసి తమ లారీ పోయినందున, పార్వతీపురం పట్టణ పోలీసు కేసు నమోదు చేసినట్లు, కాని లారీ ఆచూకీ ఇంకనూ లభించలేనట్లు, త్వరితగతిన కేసును పరిష్కరించాల్సిందిగా ఎస్పీకి ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదు పై స్పందించిన ఎస్పీ కేసు దర్యాప్తులో ఉందని, త్వరలోనే లారీ ఆచూకీ కనుగొనే విధంగా చర్యలు తీసుకోవాలని పార్వతీపురం పట్టణ పోలీసులను ఆదేశించారు.

### 21న మలి విడత కార్పొరేషన్ రుణాలకు

# ఇంటర్వ్యూలు

### మున్సిపల్ కమిషనర్ సురేంద్ర

నర్సీపట్నం : ప్రభుత్వ ఆదేశాల మేరకు బిసి, ఒసి(కాపు), ఎస్సీ, మైనార్టీ, ఎస్టీ కార్పొరేషన్ల వారు 2017 - 2018 సంవత్సరానికి సబ్సిడి రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. బ్యాంకుల సమక్షంలో పురపాలక సంఘంలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించినప్పటికీ అతి తక్కువ మంది దరఖాస్తుదారులు మాత్రమే హాజరయ్యారని మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర తెలిపారు. కావున తిరిగి ఈ నెల 21న ఉదయం 10 గంటలకు బ్యాంకర్ల సమక్షంలో పురపాలక సంఘం కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. కాబట్టి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్ధులందరూ నిర్వహించబోయే తుది ఇంటర్వ్యూలకు తప్పక హాజరు కావాలని కోరారు. ఆ విధంగా హాజరు కాని అభ్యర్ధులను పూర్తిగా ఆన్‌లైన్ జాబితా నుండి పూర్తిగా తొలగిస్తామన్నారు. అటువంటి వారు తిరిగి దరఖాస్తు చేసు కోవడానికి కూడా అవకాశం ఉండదన్నారు.

# 20న అక్షరాస్యత పరీక్షలు



సాక్షరభారత్ కోఆర్డినేటర్ వరహాలబాబు

నాతవరం : సాక్షరభారత్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20న అక్షరాస్యత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల సాక్షరభారత్ కోఆర్డినేటర్ చింతకాయల వరహాల బాబు తెలిపారు. గురువారం ఇక్కడ గ్రామస్థాయి అక్షర కార్యకర్తలంతా సమావేశం జరిగింది. ఇందులో పంచాయతీ నుంచి 30 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కనీసం మండలంలో 810 మందిని అక్షరాస్యులుగా తయారుచేయాలని కోరారు.

### పాఠశాలల్లో

# బయోమెట్రిక్ విధానం

యలమంచిలి రూరల్ : పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానం అమలుకు ఉపాధ్యాయులంతా శ్రద్ధ తీసుకోవాలని డిప్యూటీ డిఈవో రేణుక అన్నారు. యలమంచిలి స్టేషన్ రోడ్డు పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బందికి బయోమెట్రిక్ విధానంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బయోమెట్రిక్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదును యలమంచిలి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తున్నామన్నారు. ఈ మండలంలో విజయవంతమైన వెంటనే ఇంత ప్రాంతాల్లోనూ ప్రారంభిస్తామన్నారు. ఈ విధానం వల్ల అనేక లాభాలు ఉన్నాయన్నారు. విద్యా ప్రమాణాల కొలమానానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. ఎంఇఒ మూర్తి, 19 మండలాల ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, యలమంచిలి మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

### ముస్లీంల సంక్షేమానికి

### రూ.800 కోట్లు సంక్షేమ ఫలాలు అందుకోండి



విశాఖపట్నం: ముస్లీంల సంక్షేమానికి ప్రభుత్వం ఏటా రూ.800 కోట్లు కేటాయిస్తుందని ఎమ్మెల్యేవాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందుకోవాలని కోరారు. సంక్షేమ ఫలాలు వారికందించడంతో పాటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు వారి కోసం ప్రత్యేక ముస్లీం ప్రజాదర్బార్‌ను ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్నామన్నారు. యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేసి వారికి మరింత చేరువయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి, హనీఫ్, నాసర్, రవికుమార్, వాసు తదితరులు పాల్గొన్నారు.

### పాత కొయ్యూరు ఎంపిడిఓపై

# ఏసీబీకి ఫిర్యాదు

కొయ్యూరు : మండల పరిషత్ గత అధికారి ఎన్.సంతోషంపై ఏసిబికి మండల ప్రజలు ఫిర్యాదు చేశారు. ఉపాధి హామీ పథకం నిధులు స్వాహా చేశారని, అనర్హులకు పింఛన్లు మంజూరు చేసి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తదితర అంశాలను ఆధారాలతో జోడిస్తూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు పత్రాలను అందజేశారు. మండలంలోని ఉపాధి పథకంలో జరిగిన పనుల్లో అప్పటి ఎంపిడిఒ సంతోషం ఉపాధి సిబ్బంది కలిసి సుమారు కోటి యాభై లక్షల రూపాయల అవినీతికి పాల్పడ్డారు. అలాగే స్వచ్ఛభారత్ మిషన్‌లో కొమ్మిక పంచాయతీలో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణాల్లో నిధులు కైంకర్యం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకంలో మండలానికి నూతనంగా 364 కొత్త పింఛన్లు మంజూరవ్వగా, వాటిలో కొన్నింటికి జన్మభూమి కమిటీ తీర్మానాలు లేకుండా అనర్హులకు తక్కువ వయస్సు గల వారిని లబ్ధిదారులుగా చేర్పించేలా ఒక్కొక్కరి వద్ద రూ.3వేలు వంతున వసూలు చేసినట్లు తెలిసింది. స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలకు ఏ మాత్రం విలువ ఇవ్వకుండా పింఛన్‌కు కనీసం దరఖాస్తులు కూడా చేయని వారి వివరాలను వెబ్‌సైట్‌లో ప్రైవేటు నెట్ సెంటర్ల ద్వారా పొందుపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అలాగే మండల పరిషత్‌కు వచ్చే సాధా రణ నిధులు, 13వ ఆర్థిక సంఘ నిధులలోనూ చేతి వాటం చూపి భారీ అవినీతికి పాల్పడినట్లుగా తెలిసింది. ఈ బాగోతంపై ఉన్నతాధికారులతో పాటు ఏసిబికి మండలానికి చెందిన కొంత మంది ప్రజలు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపడతామని ఏసిబి అధికారులు తెలిపినట్లు ఫిర్యాదుదారులు చెప్పారు.

# చిన్నమ్మ పేరంటాలు గుడి ప్రారంభం



లక్కవరపుకోట: స్థానిక సంగం వీధిలోని విశ్వనాద్ కుటుం బం ఇలవేల్పు చిన్నమ్మ పేరంటాలు గుడిని గ్రామస్థులు పున్నవిరించి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బారీ అన్న సమారాధన కార్య క్రమం నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు అధిక సంఖ్యలో హాజరై పేరం టాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్ద డా॥ విశ్వనాద జగన్నాధ రావు తదితరులు వున్నారు.

# రఘువర్మ హత్యకు ప్రధాన కారణం బ్లాక్‌మెయిల్

**- ఇరువురి మధ్య గంజాయి రవాణాలో లావాదేవీలే వివాదానికి కారణం**
**- రఘువర్మ పోలీస్ ఇన్‌ఫార్మర్ కాదని స్పష్టం చేసిన ఏఎస్పీ**
**- వీడియో క్లిప్పింగ్ ఆధారంగా నిందితులు గుర్తింపు**



హత్య నిందితులతో పోలీసులు

నర్సీపట్నం : నర్సీపట్నంలో కలకలం రేపిన ఆర్టీసి కాంప్లెక్స్‌లో రఘువర్మ అనే యువకుడి హత్యకు పాల్పడిన నర్సీపట్నం ఎస్సీ కాలనీకి చెందిన మర్రా చిన్ని అలియాస్ బోడ(24), రోలుగుంట మండలం కొత్తపట్నం గ్రామానికి చెందిన శరమండ నారాయణమూర్తి, నర్సీపట్నం మండలం గురందొరపాలెంకు చెందిన వేపాడ రమణ అరెస్టు చేసినట్లు నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ హత్యకు గురికాబడిన ఏటిగైరంపేట గ్రామానికి చెందిన రఘువర్మకు శరమండ నారాయణమూర్తి మధ్య గంజాయి రవాణాలో బ్లాక్‌మెయిల్ విషయంలో గొడవలు ఉండేవి. గత కొన్ని నెలలుగా వీరిద్దరి మధ్య గొడవలు ఉన్నాయి. నారాయణమూర్తి తండ్రికి ఉన్న మాంసం దుకాణంలో మర్రా చిన్ని(బోడ) పని చేసేవాడు. దీని వలన వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. శరీర అకృతిలో బోడ ఆరోగ్యవంతుడిగా ఉండటాన్ని చూసి రఘువర్మపై కక్ష తీర్చుకోవడానికి తనకు సహాయం చేయాల్సిందిగా బోడను కోరారు. దీనికి బోడ కూడా అంగీకరించారు. హత్య జరిగిన రోజు ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద అనుకోని రీతిలో రఘువర్మ, నారాయణమూర్తి ఎదురు పడ్డారు. అక్కడ మరలా గొడవ జరిగింది. అనంతరం నారాయణ మూర్తి ఫోన్ చేసి బోడను రావల్సిందిగా కోరారు. దీనితో గురందొరపాలెంకు చెందిన వేపాడ రమణ వాహనాన్ని నడిపి కాంప్లెక్స్‌కు బోడను తీసుకొని వచ్చాడు. హత్య చేయడానికి రమణ కత్తిని కూడా అందజేయడం వలన ఆయన్ను కూడా అరెస్టుచేయడం జరిగిందన్నారు. 20 పర్యాయాల కంటే ఎక్కువ శరమండ రమణ గంజాయి రవాణా చేసినట్లు పోలీసులు గుర్తించారన్నారు. హత్యకు గురికాబడిన రఘువర్మ గంజాయి కేసులో నిందితుడు అన్నారు. అనేక పర్యాయాలు నారాయణమూర్తిని రఘువర్మ బెదిరించి బ్లాక్‌మెయిల్ చేయడంతో వీరిద్దరి మధ్య తగాదాలు పెరిగాయన్నారు. అదే ఈ హత్యకు దారితీసినట్లు తాము విచారణలో గుర్తించామన్నారు. కాగా రఘువర్మ పోలీస్ ఇన్‌ఫార్మర్ కాదనే విషయాన్ని గుర్తించాలని ఏఎస్పీ కోరారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో కొంత మంది గంజాయి రవాణా చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పనిపాటా లేకుండా గ్రూపులుగా చేరి సమావేశాలు పెడుతున్న వారిపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. ప్రస్తుతం పట్టణంలో అల్లరి మూకలు అదుపులో వచ్చాయన్నారు. ఈ హత్యకు వీరి ముగ్గురి మధ్య ఖచ్చితమైన సంబంధాలు ఉన్నట్లు వీడియో క్లిప్పింగ్‌లు ఉన్నాయన్నారు. దీని ద్వారా వీరు చెబుతున్న వాస్తవమేనని గుర్తించామన్నారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ సింహాద్రినాయుడు, ఎస్సై అప్పన్న, టౌన్ స్టేషన్ సిబ్బంది సంజీవ్ తదితరులు ఉన్నారు.

# 20న అఖిల గాండ్ల, తెలుకుల సంఘం శంఖారావం

విజయనగరం: ఈ నెల 20వ తేదీన విజయవాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి అఖిల గాండ్ల, తేలికుల యువజన సంఘ శంఖారవానికి అందరు తరలి రావాలని రాష్ట్ర అఖిల గాండ్ల, తేలికుల సంక్షేమ సంఘ నాయకులు రుద్ర గోపి పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్ళు పూర్తైనా గాండ్ల, తేలికుల సభ్యులలో మార్పు రాలేదని, వారి బ్రతుకులలో వెలుగులు లేవని, ఆవేదన వ్యక్తపరిచిన గోపి గాండ్ల, తేలికుల సంక్షేమానికి కార్పోరేసన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక, రాజకీయ,విద్య, ఉద్యోగ రంగాలలో గాండ్ల, తేలికుల అభ్యర్థులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన విజయవాడ గవర్నర్ పేట లో ఉన్న మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్రము లోని 13 జిల్లాల కులపెద్దలు, నాయకులతో నిర్వహించనున్న సమావేశానికి అందరు హాజరై హక్కుల సాధనకు, డిమాండ్ల పరిష్కారానికి కృషి చెయ్యాలని సూచించారు. ఈ సమావేశంలో గాండ్ల, తేలికుల అభ్యర్దులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై చర్చించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొర్రా మధుసూధన రావు, ఈశ్వర రావు, జిటి ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా నుండి తమ సంఘం తరుపున పెద్ద సంఖ్యలో ఈ శంఖారావానికి హాజరై వారి వారి సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు.

# చిత్రభాను

## ఆనందో బ్రహ్మ రివ్యూ



దెయ్యాలతో మనుషుల్ని భయపెట్టే సినిమాల గురించే మనకు తెలుసు. యేటా పదుల సంఖ్యలో ఆ తరహా సినిమాలొస్తుంటాయి. ఒకప్పుడు కేవలం భయానికే పరిమితమైన ఆ సినిమాలు కొంతకాలంగా కామెడీ రంగుని కూడా పులుముకొని హారర్ కామెడీ చిత్రాలుగా ప్రేక్షకుల్ని అలరిస్తున్నాయి. తొలిసారి అందుకు భిన్నంగా మనుషుల్ని చూసి దెయ్యం భయపడే నేపథ్యంతో కూడిన సినిమా అనే ప్రచారంతో ప్రేక్షకుల ద ృష్టిని ఆకర్షించింది... %--%ఆనందో బ్రహ్మ%--%. భయానికి నవ్వంటే భయం అనే కాన్సెప్టుతో తెరకెక్కిన ఆ చిత్రంలో తాప్సి నటించడం మరో ప్రధాన ఆకర్షణ. కొంచెం విరామం తర్వాత తాప్సి తెలుగులో నటించిన చిత్రమిది. మరి ఆమె పునరాగమనం విజయవంతంగా జరిగినట్టేనా? అసలు మనుషుల్ని చూసి దెయ్యం ఎలా భయపడింది?

కథేంటంటే?: సిద్ధు (శ్రీనివాస్ రెడ్డి)కి గుండె జబ్బు. ఏటీఎమ్ దగ్గర సెక్యూరిటీ గార్డుగా పనిచేసే ఫ్లూట్ రాజు (వెన్నెలకిషోర్) తనకున్న రేచీకటి సమస్య వల్ల ఓ కేసులో ఇరుక్కుంటాడు. తాగుడుకి బానిసయిన తులసి (తాగుబోతు రమేష్)కి ఇంట్లో సమస్యలు. బాబు (షకలక శంకర్) సినిమా పిచ్చితో తన షాప్ అమ్మేసి ఇబ్బందుల్లో పడతాడు. ఇలా ఒకొక్కరిదీ ఒక్కో సమస్య. అందరికీ డబ్బు అత్యవసరం. ఈ దశలోనే సిద్ధుకి తాను పనిచేసే బార్‌లో శ్రీలక్ష్మీనిలయం ఇంటి యజమాని రాము (రాజీవ్ కనకాల) పరిచయమవుతాడు. దెయ్యాలున్నాయనే ప్రచారంతో తన శ్రీలక్ష్మీనిలయం అమ్ముడుపోకుండా నిలిచిపోయిందని బాధపడుతుంటాడు రాము. అది విన్న సిద్ధు తాము ఆ ఇంట్లో కొన్ని రోజులు నివసించి దెయ్యాల్లేవని నిరూపిస్తామని, అప్పుడు ఇల్లు సులభంగా అమ్ముడుపోతుంది కాబట్టి... వచ్చే లాభంలో తమకు కొంత ఇస్తే సరిపోతుందని సలహా ఇస్తాడు. అందుకు రాము కూడా ఒప్పుకోవడంతో సిద్ధు... ఫ్లూట్‌రాజు, తులసి, బాబులతో కలిసి ఆ ఇంట్లోకి వెళతాడు. మరి ఆ ఇంట్లోకి వెళ్లాక వాళ్లకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? దెయ్యాల్ని చూసి మనుషులు భయపడ్డారా? లేక మనుషుల్ని చూసి దెయ్యాలే భయపడ్డాయా? ఇంతకీ ఆ శ్రీలక్ష్మీ నిలయం ఎవరిది? తదితర విషయాల్ని తెరపైనే చూడాలి.

ఎలా ఉందంటే?: ఒక ఇంటి చుట్టూ సాగే కథ ఇది. మొదట దెయ్యాలు మనుషులుగానే పరిచయమవుతారు. కానీ ఇంట్లోకి మనుషులొచ్చాకే తాము దెయ్యాలమనే విషయం వాటికి అర్థమవుతుంది. అప్పట్నుంచే కథలో ఆసక్తి మొదలవుతుంది. ఆరంభంలో వచ్చే సన్నివేశాలు ఇదివరకు చూసిన దెయ్యాల సినిమాల్నే గుర్తు చేస్తాయి. కిటికీల చప్పుళ్లు, ఉన్నట్టుండి తలుపులు తెరుచుకోవడం వంటి సన్నివేశాలు ఇది కూడా సగటు దెయ్యం సినిమానే అనిపిస్తుంది. కానీ దెయ్యాలకి తాము దెయ్యాలమని తెలిశాక కథలో వేగం పుంజుకొంటుంది. ఆ తర్వాత ఆ ఇంట్లోకి వెళ్లే నలుగురు పాత్రల్ని పరిచయం చేసే సన్నివేశాలతో సినిమా సరదా సరదాగా సాగిపోతుంది. ద్వితీయార్ధంలోనే సినిమా అసలు కథలోకి ప్రవేశిస్తుంది. దెయ్యాల ఇంట్లో నివసించడానికి వెళ్లిన నలుగురికి నాలుగు రకాల సమస్యలు ఉండటం, ఆ సమస్యల గురించి దెయ్యాలకి తెలియకపోవడం, దాంతో మనుషులేంటి ఇలా ప్రవర్తిస్తున్నారని అవి భయపడటంతో ఆయా సన్నివేశాలు రక్తికడతాయి. దెయ్యం నేపథ్యంలో ఇదివరకు వచ్చిన చిత్రాలకి భిన్నంగా సాగే చిత్రమిది. కొన్నిసార్లు దెయ్యాలు మనుషులకి భయపడుతుంటాయి. దాంతో కామెడీ బాగా పండింది. అసలు ఆ ఇంట్లో మనుషులు దెయ్యాలుగా ఎలా మారారనే అంశం కూడా కథలో ఆసక్తిని రేకెత్తించేలా తీర్చిదిద్దాడు దర్శకుడు. సంక్లిష్టమైన ఈ కథని దర్శకుడు చాలా స్పష్టతతో తీర్చిదిద్దాడు.


ఎవరెలా చేశారంటే?: మొదట్నుంచీ తాప్సినే సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తూ వచ్చింది. అయితే తాప్సితో పోలిస్తే శ్రీనివాస్‌రెడ్డి, షకలక శంకర్, వెన్నెలకిషోర్, తాగుబోతు రమేష్ పాత్రలకే ఎక్కువ ప్రాధాన్యం కనిపిస్తుంది. తాప్సి పాత్ర భయపెట్టింది తక్కువే, అలాగే నవ్వించిందీ లేదు. మంచి కథలో భాగమయ్యాననే సంత ృప్తి ఆమెకి లభిస్తుందంతే. శ్రీనివాసరెడ్డి, వెన్నెలకిషోర్, షకలక శంకర్, తాగుబోతు రమేష్ పాత్రలు చేసిన సందడే సినిమాకి ప్రధాన బలం. షకలక శంకర్ చేసిన స్పూఫ్‌లు బాగా నవ్వించాయి. తెరపై బోలెడన్ని పాత్రలు కనిపిస్తాయి. అయితే ఆ స్థాయిలో మాత్రం నవ్వులు పండలేదు. ఆయా నటులు పాత్రల పరిధి మేరకు నటించారు. సాంకేతికంగా సినిమా బాగుంది. కె సంగీతం, అనిష్ తరుణ్‌కుమార్ కెమెరా పనితనం చక్కగా కుదిరింది. దర్శకుడు మహి వి.రాఘవ్ కథని రాసుకొన్న విధానం, దాన్ని తెరపైకి తీసుకొచ్చిన విధానం ఆకట్టుకుంది. నిర్మాణం పరంగా కూడా లోటేమీ కనిపించదు.

## బిగ్‌బాస్‌లోకి మళ్లీ రాను : ఓవియ



తమిళ బిగ్‌బాస్ రియాలిటీ గేమ్ షోలోకి మళ్లీ వచ్చేది లేదని నటి ఓవియ స్పష్టం చేశారు. షోలో తనను కార్నర్ చేసిన వారిని ద్వేషించొద్దని అభిమానులను కోరారు. ఈ మేరకు యుట్యూబ్‌లో వీడియో పెట్టారు. బిగ్‌బాస్ షోలో తనకెదురైన అనుభవాలు, తాను బయటకు వెళ్లిపోవడానికి దారి తీసిన పరిస్థితులు, ఆరవ్‌తో తన ప్రేమాయణం, ఇటీవల మారిన తన హెయిర్‌స్టైల్ గురించి ఈ వీడియోలో ప్రస్తావించారు. ప్రేమ పట్ల తనకు పూర్తి నమ్మకం ఉందని, తనది నిజమైన ప్రేమని స్పష్టం చేశారు. బిగ్‌బాస్ షో నుంచి తాను బయటకు రావడానికి కారణమైన జూలీ, శక్తిలను కార్నర్ చేయొద్దని అభిమానలకు విజ్ఞప్తి చేశారు. 'మనల్ని ఎవరైనా కార్నర్ చేస్తే ఆ బాధ ఎలావుంటుందో నాకు తెలుసు. అందుకే జూలీ, శక్తిలను కార్నర్ చేయొద్దని కోరుతున్నా. తప్పులు చేయడం మానవ నైజం. దానికి నేను కూడా మినహాయింపు కాదు. అందరిలాగే నేను కూడా పెర్‌ఫెక్ట్ కాదు. కాబట్టి వారిని కార్నర్ చేయొద్దు. అభిమానులు ఇలా చేయడం నాకు ఇష్టముండద'ని వీడియోలో ఓవియ పేర్కొన్నారు. ప్రస్తుతం కేరళలోని కొచ్చిన్‌లో ఆనందంగా గడుపుతున్నానని తెలిపారు. మారిన తన హెయిర్ స్టైయిల్ గురించి చెబుతూ.. కేన్సర్ బాధితుల కోసం తన జుట్టును దానం చేసినట్టు వెల్లడించారు. బిగ్‌బాస్‌ను తిరిగిరానని, వెండి తెరపై తనను ఆదరించాలని అభిమానులను కోరారు.

## రజనీకాంత్ అతిథిగా..



మహేష్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం స్పైడర్. ఏ.ఆర్.మురుగదాస్ దర్శకుడు. తెలుగు, తమిళ భాషల్లో దసరా కానుకగా ప్రేక్షకులముందుకు రానుంది. మహేష్‌బాబు పుట్టిన రోజు సందర్భగా ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలకు భారీగా సన్నాహాలు చేస్తున్నది చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్. చెన్నైలో ఏర్పాటు చేయబోతున్న ఓ కార్యక్రమానికి రజనీకాంత్, ప్రముఖ తమిళ దర్శకుడు శంకర్ ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారని సమాచారం. రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 2.0 థియేట్రికల్ హక్కుల్ని లైకా ప్రొడక్షన్స్ సంస్థ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో స్పైడర్ ప్రచార కార్యక్రమానికి రజనీకాంత్ ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారని తెలిసింది.

## అవధుల్లేని ఆనందం



సినిమాల జోరు తగ్గినా సామాజిక మాధ్యమాల్లో మాత్రం అంతులేని అభిమాన గణంతో దూసుకుపోతున్నది గోవా సొగసరి ఇలియానా. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఖాతాను అనుసరించే వారి సంఖ్య ఆరు మిలియన్లకు(అరవై లక్షలు) చేరుకున్నది. ఈ సందర్భంగా ప్రియుడు ఆస్ట్రేలియన్ ఫొటోగ్రాఫర్ ఆండ్రూ నీబోన్ తీసిన తన బ్లాక్ అండ్ వైట్ ఫొటోను అభిమానులతో పంచుకున్నది ఇలియానా. ఫాలోవర్స్ సంఖ్య ఆరు మిలియన్లకు చేరుకోవడం అవధులేని ఆనందాన్ని కలగిస్తున్నదని తెలిపింది. సినీ కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితం, ప్రియుడి గురించిన ముచ్చట్లు ఏదైనా నిర్మొహమాటంగా సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకుంటుంది ఇలియానా. అదే ఆమెకు సోషల్‌మీడియాలో భారీ అభిమానగణాన్ని తెచ్చిపెట్టింది. దక్షిణాదికి భిన్నంగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన తొలినాళ్లలో గ్లామర్ పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించిన ఇలియానా గత కొంతకాలంగా నటనకు ఆస్కారమున్న పాత్రలవైపు మొగ్గుచూపుతున్నది.

## యుద్ధానికి సిద్ధం



నాగచైతన్య, లావణ్య త్రిపాఠి జంటగా నటిస్తున్న చిత్రం యుద్ధం శరణం. వారాహి చలన చిత్రం పతాకంపై రజని కొర్రపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కృష్ణ ఆర్.వి. మరిముత్తు దర్శకుడు. శ్రీకాంత్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ట్విట్టర్ ద్వారా శ్రీకాంత్ ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్ కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతున్నది.

తను బతకడం కోసం బలవంతుడైన శత్రువుపై తెగింపుతో పోరాడే యువకుడిగా నాగచైతన్య పాత్ర నవ్యరీతిలో సాగుతుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిం చారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్ర మాలు జరుగుతున్నాయి. ఈ చిత్రానికి వివేక్‌సాగర్ సంగీతాన్ని అందిస్తున్నారు.

## ప్రభాస్‌తో ఛాన్స్..



ప్రభాస్‌తో కలిసి సాహో సినిమాలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నందుకు బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ చాలా ఎగ్జైట్ అవుతోంది. తన ఎగ్జైట్‌మెంట్‌ని ఆపుకోలేని శ్రద్ధా కపూర్ ట్విటర్ వేదికగా తన సంతోషాన్ని వ్యక్తపర్చింది. ఒకవిధంగా శ్రద్ధా కెరీర్‌లో ఇది ఆమెకి ఓ స్పెషల్ మూవీ అనే చెప్పుకోవచ్చు. బాహుబలి సినిమాతో బాలీవుడ్‌లోనూ స్టార్‌డమ్ సంపాదించుకున్న ప్రభాస్ ఆ తర్వాత చేస్తున్న సినిమా ఇదే కావడమే అందుకు ఓ కారణం. అందుకే శ్రద్ధా కూడా అంతగా ఎగ్జైట్ అవుతోంది. రన్ రాజా రన్ ఫేమ్ సుజీత్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాకు హాలీవుడ్ స్టంట్ మాస్టర్ కెన్నీ బేట్స్ ఫైట్స్ కంపోజ్ చేయనుండటం మరో విశేషం. యాక్షన్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కనున్న మూవీ కావడంతో అందుకు అనుగుణంగా రొమేనియా, అబు ధాబి, యూరప్ దేశాల్లో ఈ సినిమాలోని అధిక భాగాన్ని తెరకెక్కించనున్నారు. దాదాపు రూ. 150 కోట్ల బడ్జెట్‌తో రూపొందనున్న 'సాహో' వచ్చే ఏడాది ఆడియెన్స్ ముందుకు రానుంది.

## 'మహానుభావుడు' ఫస్ట్‌లుక్



శతమానం భవతి సినిమాతో హిట్ కొట్టిన శర్వానంద్ ఆ తర్వాత మారుతి డైరెక్షన్‌లో 'మహానుభావుడు' అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకొచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ప్రస్తుతం మహానుభావుడు సినిమా ఫస్ట్‌లుక్, టీజర్ విడుదలకి ఏర్పాట్లు చకాచకా జరిగిపోతున్నాయి. ఇప్పటికే ఒక పాట మినహా సినిమా మొత్తం షుటింగ్ జరుపుకుంది ఈ సినిమా. ఈ నేపథ్యంలోనే ఈనెల 24వ తేదీన ఫస్ట్ లుక్, టీజర్ విడుదల చేసేందుకు రెడీ అయ్యాడు డైరెక్టర్ మారుతి. దసరా సీజన్‌లోనే తమ సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నట్టు నిర్మాతలు ప్రమోద్, వంశీ తెలిపారు. తాజాగా మీడియాకు ఈ డీటేల్స్ వెల్లడించిన డైరెక్టర్ మారుతి.. భలే భలే మగాడివోయ్ సినిమా పూర్తి కాగానే శర్వానంద్‌ని దృష్టిలో పెట్టుకుని ఈ కథ రాసుకున్నట్టు చెప్పాడు. నిన్నటినుంచే ఈ సినిమా డబ్బింగ్ మొదలుపెట్టినట్టు తెలిపాడు మారుతి. భలే భలే మగాడివోయి, బాబు బంగారం లాంటి చిత్రాల తర్వాత మారుతి డైరెక్షన్‌లో వస్తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కి ఎస్ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు.



# ఘనంగా ఎమ్మెల్యే పీలా జన్మదిన వేడుకలు






అనకాపల్లి : అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంఘా జరిగాయి. స్థానిక నూకాంభిక అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో అభిమానులు కేరింతల నడుమ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకి కార్యకర్తలు అభిమానులు, నాయకులు, ఆలయ ముఖద్వారం వద్ద స్వాగతం పలికారు. పెద్దఎత్తున బాణా సంచా కాల్చారు. అభిమానులు పీలాకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఆలయం వద్దకు తోడుకుని వెళ్లారు. ఆలయం ఇవో ఎన్. సుజాత, ఎమ్మెల్యేకి స్వాగతం పలికి గర్భ గుడిలోకి తీసుకుని వెళ్లారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో పూజ నిర్వహించి ఆశర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా పీలా మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పీలాకు ఎంపి అవంతి శ్రీనివాసరావు గజమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆర్ఇసిఎస్ చైర్మన్ కొటాన అప్పారావు, విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు, కొణతాల వెంకటరావు, కరణం శ్రీనివాసరావు (చెక్కలన్న), ఎఎంసి డైరెక్టర్ శెట్టి వెంకటరమణ, శెట్టి పైడియ్యనాయుడు, డాక్టర్ విష్ణుమూర్తి సత్యవతి, సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి దేవస్థాన చైర్మన్ ధనాల విష్ణుచౌదరి, జిల్లా తెలుగుయువత సమన్వయ కార్యదర్శి కొణతాల నూకునాయుడు, సుంకర చంటి, ఎంపిపి కొణతాల వెంకటసావిత్రి, గంగిరెడ్ల గోవింద్, కోట్ని ఈశ్వరరావు, దాడి నాగేశ్వరరావు, నంబారు శ్రీను, కరణం శ్రీనివాసరావు, రేఖారమణమూర్తి, పల్లెల నాగేశ్వరరావు, పూడి కొండలరావు, ఇంటి సూరిబాబు, నక్కా చెల్లయ్య, పోల్నాటి అప్పారావరు, సాయిరాం విజిటబుల్స్ అధినేత యల్లపు రాము, యల్లపు వెంకటరమేష్, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

### ఆకట్టుకున్న ఫోటో ఎగ్జిబిషన్

అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింధ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా నూకాంబిక ఆలయ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను అందరినీ ఆకట్టుకుంది. జిల్లా తెలుగుయువత, సమన్వయ కార్యదర్శి కొణతాల నూకునాయుడు ఆధ్వర్యంలో ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. గత మూడేళ్లలో ఎమ్మెల్యే పీలా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సేవా కార్యక్రమాలతో కూడిన ఫోటలను ఇందులో ప్రదర్శించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కార్యకర్తలు, అభిమానులు, ఫోటో ఎగ్జిబిషన్ను ఆశక్తిగా తిలకించారు. ఎమ్మెల్యే కూడా ఎగ్జిబిషన్ పరిశీలించి, నిర్వాహకులను అభినందించారు. ఏది ఏమైనా ఎగ్జిబిషన్కు అనుహ్య స్పందన లబించింది.

### పేద మహిళలకు చీరల పంపిణీ

అనకాపల్లి... ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా సుంకరమెట్ట, సత్యనారాయణ, స్వామి దేవస్థాన చైర్మన్ ధనాల విష్ణుచౌదరి, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేతుల మీదగా పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1000 మందికి వీటిని అందజేశారు. పట్టణంలో వార్డు కి 10 మంది చొప్పున, మండలంలో గ్రామానికి 10 మంది చొప్పున పేదలను ఎంపిక చేసి



అర్హులైన వారందరికి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల నూకునాయుడు, కొణతాల వెంకటరావు, సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి దేవస్థానం డైరెక్టర్ల ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## ఎన్ఎస్టిఎల్ 48వ ల్యాబ్ రైజింగ్ డే వేడుకలు




విశాఖపట్నం : నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబొరేటరీ (ఎన్ఎస్టిఎల్) 48వ ల్యాబ్ ఆవిర్భావ దిన్సోవ వేడుకలు ఘనంగా నిర్వహించింది. 1969 ఆగస్టు 20న ఏర్పాటైన ఎన్ఎస్టిఎల్ అంచెలంచెలుగా ఎదుగుతూ రక్షణ శాఖ ఆర్ & డికు ఎనలేని సేవలను అందిస్తోంది. అండర్ వాటర్ ఆయుధాలు మరియు వ్యవస్థలకై డిఆర్డిఓయొక్క ప్రధానమైన సంస్థగా ఎన్ఎస్టిఎల్ పేరొందింది. తూర్పు నౌకాదళ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్, వైస్ అడ్మిరల్ హెచ్సిఎస్ దిష్ట్ ఎన్ఎస్టిఎల్ మానసి ఆడిటోరియంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిధిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్ఎస్టిఎల్ అందుకున్న మైలు రాళ్లను గుర్తుచేశారు. భారత నావికాదళాలకు కావాల్సిన ఆయుధాలను మరింత సృజనతో ఎన్ఎస్టిఎల్ అందించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎస్టిఎల్ డైరెక్టర్ డా. ఓ.ఆర్. నంద గోపన్ మాట్లాడుతూ ఎన్ఎస్టిఎల్ అభ్యున్నతికి డాక్టర్లు, సైంటిస్ట్లు, అధికారులు, సిబ్బంది చేసిన కృషిని కొనియాడారు.

ఎన్ఎస్టిఎల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా దశ దాన శిబిరాన్ని నిర్వహించారు. అలాగే ఎన్ఎస్టిఎల్ ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు సిబ్బంది పలు ఆటల పోటీలు కూడా నిర్వహించి విజేతలకు శ్రీమతి లలితా నంద గోపన్ బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమాలలో పలువురు అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జట్లను ప్రకటించిన ఆసీస్

సిడ్నీ: ఈ ఏడాది భారత పర్యటనకు వచ్చే ఆస్ట్రేలియా జట్లను ఆ దేశ బోర్డు శుక్రవారం ప్రకటించింది. సెప్టెంబరు-అక్టోబరులో ఆస్ట్రేలియా భారత్లో పర్యటించనుంది. ఈ పర్యటనలో ఆతిథ్య భారత్తో కంగారూల జట్టు 5 వన్డేలు, 3 టీ20లు ఆడనుంది. వన్డేల కోసం ఒక జట్టును, టీ20ల కోసం మరో జట్టును ఎంచుకున్న ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు జట్టు సభ్యుల పేర్లను వెల్లడించింది.

గాయంతో బాధపడుతున్న మిచెల్ స్టార్క్కు భారత పర్యటనలో చోటు దక్కలేదు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత కూడా నవంబరులో ప్రారంభంకానున్న యాషెస్ సిరీస్ని దృష్టిలో ఉంచుకుని స్టార్క్కు విశ్రాంతి కల్పించినట్లు బోర్డు ప్రతినిధులు తెలిపారు. పేస్ బౌలర్లు జేమ్స్ ఫాల్కనర్, నాథన్ కౌల్టర్ నైల్, ఆల్రౌండర్లు ఆస్టన్ అగర్, హిల్టన్ కార్ట్రైట్ వన్డే జట్టులో స్థానం దక్కించుకున్నారు. వన్డే, టీ20 జట్లకు స్టీవ్ స్మిత్ నాయకత్వ బాధ్యతలు వహించనున్నాడు.

**వన్డే జట్టు**

స్టీవ్ స్మిత్(కెప్టెన్), డేవిడ్ వార్నర్(వైస్ కెప్టెన్), ఆస్టన్ అగర్, హిల్టన్ కార్ట్రైట్, నాథన్ కౌల్టర్ నైల్, కమిన్స్, జేమ్స్ ఫాల్కనర్, అరోన్ ఫించ్, హేజిల్వుడ్, ట్రావిస్ హెడ్, మ్యాక్స్వెల్, మార్కస్ స్టొయినిస్, మాథ్యూ వేడ్, అడమ్ జంపా.

**టీ20 జట్టు**

స్టీవ్ స్మిత్(కెప్టెన్), డేవిడ్ వార్నర్(వైస్ కెప్టెన్), జాసన్ బెహ్రెన్డోర్ఫ్, డాన్ క్రిస్టియన్, నాథన్ కౌల్టర్ నైల్, కమిన్స్, అరోన్ ఫించ్, ట్రావిస్ హెడ్, మొయిసెస్ హెన్రిక్స్, మ్యాక్స్వెల్, టిమ్ పైని, కేన్ రిచర్డ్సన్, అడమ్ జంపా. ప్రస్తుతం కోహ్లి సేన శ్రీలంక పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఐదు వన్డేల సిరీస్లో భాగంగా ఆగస్టు 20న భారత్-శ్రీలంక మధ్య తొలి వన్డే జరగనుంది. ఆసీస్ జట్టు బంగ్లాదేశ్ పర్యటనలో ఉంది.

### మంత్రి అయ్యన్న చేతుల మీదుగా

# ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ



నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండల కేంద్రమైన నాతవరం ఎంపిడిఒ కార్యాలయం వద్ద శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు ఇళ్లు మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడు సంవత్స రాల్లో 10లక్షల మందికి ఇళ్లు మంజూరు చేశామన్నారు. నర్సీపట్నంలో నియోజక వర్గంలో 4018 ఇళ్లు మంజూరు చేశారన్నారు. నాతవరం మండలానికి 1356 ఇళ్లు మంజూరు చేయగా 739 మందికి మంజూరు పత్రాలు పంపిణీ చేశామన్నారు.

దళారుల బారిన పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా లబ్ధిదారుని ఖాతాలోనే సొమ్ముపడేలా చేశారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లు డబ్బులు చాలక అసంతృప్తిగా ఉన్న 2102 ఇళ్లు గుర్తించామని, వాటి నిమిత్తం ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.25వేలు ఇస్తామన్నారు. ఒక నాతవరం మండలంలో 578 మందిని గుర్తించామన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 71 చెరువులను రూ.11కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. వచ్చే సంవత్సరం కూడా మరో రూ.11కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో 45లక్షల పింఛన్లు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.సూర్యారావు, ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి రమణ, హౌసింగ్ ఇఇ, డిఇ, తహసీల్దార్ కనకరావు, ఎంపిడిఒ యాదగిరీశ్వరారవు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్లు పాల్గొన్నారు.

## డిప్లమో కోర్సుల్లో నేడు ప్రవేశాలు విదేశీ భాష కోర్సులకు ప్రవేశాలు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న పలు డిప్లమో కోర్సులకు నేడు రెండో దశ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు విదేశీ భాషల విభాగం సంచాలకులు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి పెదవాల్తేరులోని ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో సాఫ్ట్స్కిల్స్, స్పేనిష్, జపనీస్, ఫ్రెంచ్, జర్మన్ భాష కోర్సులకు ప్రవేశాలు నిర్వహిస్తారన్నారు. ఆరునెలల కాలవ్యవధి కలిగిన సాయంకాలం నిర్వహించే ఈ కోర్సుల్లో నేరుగా ప్రవేశాలు పొందవచ్చునన్నారు.

పరిమిత సంఖ్యలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేయనివారు సైతం నేరుగా ప్రవేశాలకు హాజరు కావచ్చునన్నారు. తమ విద్యార్హతలుతెలియజేసే సర్టిఫికేట్లు, నిర్ణీత ఫీజు చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com